నవభూమి
www.navabhoomi.in
5 హైదరాబాద్ శుక్రవారం 22 । ఆగస్టు । 2025

# వయోజనులకు ఉల్లాస్ ద్వారా అక్షరాస్యత,జీవన నైపుణ్యాలు



**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 22:-** సమాజంలో జీవితాంతం విద్యాభ్యాసన(ఉల్లాస్, యుఎల్ఎల్ఎఎస్) ఎన్ఇపి -2020 ప్రకారం సంపూర్ణ అక్షరాస్యత సాధించడానికి ఉల్లాస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు వివిధ కారణాలవల్ల 15 సంవత్సరాలు ఆ పైబడిన చదువుకొని వయోజనులందరూ ఈ కార్యక్రమం ద్వారా అక్షరాస్యతతో పాటు కీలకమైన జీవన నైపుణ్యాలు నేర్చుకుంటారు. ఈ కార్యక్రమంలో స్వయం సహాయక సంఘాలు, పాఠశాల ఉపాధ్యాయులు, భాగస్వాములవుతారు. పాఠశాలను యూనిట్ గా తీసుకొని హైబ్రిడ్ పద్ధతిలో ఉల్లాస్ కార్యక్రమం నిర్వహించబడుతుంది. రాష్ట్ర సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా ఉల్లాస్ బోధన అభ్యసన సామాగ్రిని పొందుపరచడం జరిగింది చదువు నేర్చుకున్న వారికి సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది.కార్యక్రమం తరగతి గదులు లైబ్రరీలు డిజిటల్ వనరులు గల సామాజిక చైతన్య కేంద్రాలలో నిర్వహించబడుతుంది.స్వయం సహాయక సంఘాలలో ఎస్ఎస్సి, ఇంటర్ చదువుకున్న మహిళలు వాలంటీర్ టీచర్లా వ్యవహరిస్తారు.అవగాహనతో చదవడం, రాయడం అంకెలు గుర్తించడం వంటి కనీస సామర్థ్యాలతో కూడిన లెక్కలు చేయడం నేర్పించారు. నల్గొండ జిల్లాలో నిరక్షరాస్యులైన సమాఖ్య సంఘ మహిళలు 61779 గా గుర్తించారు. వీరిలో 52,249 మందిని ఉల్లాస్ యాప్ లో నమోదు చేశారు. వీరికి బోధకులుగా 5,049 వాలంటరీ టీచర్లను నమోదు చేశారు. కార్యక్రమం జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, జిల్లా విద్యాశాఖ, వయోజన విద్యాశాఖ సహకారంతో అక్షరాస్యులుగా మార్చుటకు గురువారం జిల్లా పరిషత్బాలికల ఉన్నత పాఠశాలలో నియోజకవర్గ స్థాయి శిక్షణ మిర్యాలగూడ మండల విద్యాధికారి లావూరి బాలు కోర్స్ డైరెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో డిఆర్పి బాలు, ఆర్పీలు రఘు, శ్రీనివాస్ రెడ్డి, వెంకన్న శ్రీశైలం, ఉపాధ్యాయులు విఒఎలు పాల్గొన్నారు.

## భావితరాలకు కలుషితం లేని ప్రకృతిని అందిద్దాం





**గరిడేపల్లి-నవభూమి:** గరిడేపల్లి మండలం గడ్డిపల్లి ఆదర్శ పాఠశాలలో జరిగిన పచ్చదనం ప్రకృతి పర్యావరణ కార్యక్రమాలు భాగంగా డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న యంగ్ ఎర్త్ లీడర్స్ ఆధ్వర్యంలో గురువారం మండలం లోని తెలంగాణ ఆదర్శ పాఠశాల గడ్డిపల్లిలో ఔషధ మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్ పాల్గొని మాట్లాడుతూ పచ్చని భవిష్యత్తు కోసం మొక్కలు నాటాలి అని అన్నారు.ప్రతి విద్యార్థి పచ్చదనం పెంపొందించుటలో బాధ్యతగా ఉండాలని, ఇప్పటి తరం విద్యార్థులు భవిష్యత్తు పర్యావరణ రక్షకులు కావాలని అన్నారు. అనంతరం తెలంగాణ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.ప్రసన్నకుమారి మాట్లాడుతూ పచ్చదనం ప్రకృతి పర్యావరణం గురించి విద్యార్థిని విద్యార్థులకు ఈ స్థాయి నుండి నేర్చుకొని భవిష్యత్ తరాలకు కలుషితం లేని ప్రకృతిని అందిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో జి దయాకర్, సతీష్, డాక్టర్ శివకృష్ణ,శైలజ, శాంతి ప్రియ, రామకృష్ణ,దామ్లా, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ జిల్లా కోఆర్డినేటర్ మామిడి శంకరయ్య, ఫీల్డ్ కో ఆర్డినేటర్ కత్తి కోటయ్య,మెంటార్ టీచర్ శ్రీనివాస్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ఎంగ్ ఎర్త్ లీడర్స్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో జూనియర్ అసిస్టెంట్ జియావుద్దీన్ మృతి



**గరిడేపల్లి-నవభూమి:** గరిడేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న జియావుద్దీన్ గురువారం పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న సమయంలో గుండెపోటు రావడంతో మృతి చెందాడు.అతని మృతిపట్ల పాఠశాల సిబ్బంది సంతాపాన్ని తెలియజేశారు..

## సర్వారం గ్రామపంచాయతీ సిబ్బంది దోమల నివారణకు తగు చర్యలు



**గరిడేపల్లి-నవభూమి:** గరిడేపల్లి మండలం సర్వారంలో గత సంవత్సరం డెంగీ చికెన్ గున్యా జ్వరాలు గ్రామ ప్రజలను ఇబ్బంది పడ్డారు గ్రామ ప్రజలు మంచాలకే పరిమితం ఐయ్యారు పిల్లలు పెద్దలు వొళ్లు కీళ్ళు నొప్పులతో కర్రలు పట్టుకొని నడవాల్సి వచ్చింది దోమలు ఎక్కువగా ఉన్న కారణంగా గ్రామ పంచాయితీ కార్యదర్శి కొత్తపల్లి నాగరాజు సిబ్బంది సిద్దయ్య తిరపయ్య శంభయ్య సహకారం తీసుకొని గ్రామ యువత ప్రజల సహాయ సహకారంతో గ్రామంలో దోమలను నివారించడానికి ప్రతి బజార్ వీధి చెట్లు సైడ్ డ్రైన్లు ప్రతి చోటా గ్రామం లో అర్ధ రాత్రి వరుకు ఉండి దోమల మందు పొగ మిషన్ తో ఫాగింగ్ చేశారు.


## వైటిపిఎస్ భూ నిర్వాసితులకు 335 ఉద్యోగాలు కల్పించినందుకు స్వీట్ల పంపిణీ

### బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ సంబరాలు

### సిఎం, డిప్యూటీ సిఎం, మంత్రులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ చిత్రపటానికి పాలాభిషేకం

**మిర్యాలగూడ/దామరచర్ల, ఆగస్టు 21:-** మిర్యాలగూడ శాసనసభ్యులు నియోజకవర్గం దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణంలో భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించిన సందర్భంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తూ సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తంకుమార్రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కె. శంకర్ నాయక్ ల చిత్రపటానికి పవర్ స్టేషన్ ఎదుట గురువారం పాలాభిషేకం చేశారు.

అనంతరం బాణసంచా కాల్చి స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవర్ స్టేషన్ కోసం భూములను ఇచ్చి సర్వం కోల్పోయిన 335 మంది భూ నిర్వాసితులకు ఉద్యోగాలు ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వంఆదుకుందన్నారు. తమకు ఇచ్చిన హామీ మేరకు గత ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించలేదన్నారు. హామీని నెరవేర్చేల అహర్నిశలు కృషిచేసిన స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.





### చేనేత కళ పునర్వైభవానికి

# రాష్ట్ర ప్రభుత్వం కృషి





**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఆగస్టు 21:**అంతరించి పోకుండా చేనేత కళ పునర్నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని చేనేత అండ్ జోళి రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రా మయ్యర్ అన్నారు.పురపాలక కేంద్రంలో గురువారం హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కమిషనర్ సహకారంతో ఏర్పాటు చేసిన పోచంపల్లి ప్రొడ్యూసర్స్ కంపెనీ హ్యాండ్లూమ్ షోరూం ప్రారంభానికి ముఖ్యఅతిథిగా ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా వివర్ సర్వీస్ సెంటర్ డెవలప్మెంట్ కమిషనర్ అరుణ్ కుమార్ తో కలిసి షో రూమ్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా షోరూంలో ఏర్పాటు చేసిన రాష్ట్రంలోని వివిధ చేనేత వస్త్రాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేనేత వస్త్రాలు సుస్థిర కాలాలపాటు నిలిచి ఉండే విధంగా వినూత్న డిజైన్లను రూపొందించే విధంగా ప్రతి చేనేత కళాకారులు కృషి చేయాలని ఆమె కోరారు.ఆధునిక కాలంలో ప్రింటెడ్ చీరల నకిలీ వస్త్రాల ఇబ్బందులు అరికట్టే విధంగా ప్రభుత్వం ప్రభుత్వమే చీరలకు లేబుల్ విధానాన్ని ఏర్పాటు చేయనున్నదని ఆమె తెలిపారు. ఈ ప్రాంత కళాకారులు కోసం చేనేత వస్త్రాలు ఇంటర్నేషనల్ ఎగుమతి ఉత్పత్తుల పెంచే విధంగా ఇక్కత్ వస్త్రాల లో కూడా నేచురల్ డై ఏర్పాటు చేయాలని ప్రభుత్వం హ్యాండ్లూమ్ పార్క్ లో రాష్ట్రంలోని మొదటిసారిగా రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ శారదా దేవి ఆధ్వర్యంలో నాచురల్ డైయింగ్ యూనిట్ని ఏర్పాటు చేయనున్నామని ఆమె తెలిపారు. నాచురల్ డయింగ్ ద్వారా ఇంటర్నేషనల్ స్థాయిలో చేనేత వస్త్ర ఉత్పత్తులు ఎంతో డిమాండ్ ఉంటుందని అన్నారు. హ్యాండ్లూమ్ పార్క్ చేనేత కార్మికులు వాడుకునే విధంగా రిపేర్లను ప్రారంభించామని ఆమె తెలిపారు. కాగా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఒకటి, రెండు సంవత్సరాలలో ఐ .ఐ. హెచ్ .టి యూనివర్సిటీ ఇక్కడ ఏర్పాటు చేయనున్నామని అన్నారు. చేనేత రుణమాఫీకి సంబంధించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతుందని అది పూర్తి కాగానే కార్మికులకు రుణమాఫీ పూర్తవుతుందని ఆమె తెలిపారు.రాష్ట్రంలోనే మొదటి పైలెట్ షోరూం.వీవర్ సర్వీస్ సెంటర్ ఎడి అరుణ్ కుమార్.రాష్ట్రంలోని అన్ని చేనేత వస్త్రాలు ఒకే చోట దొరికే విధంగా వీవర్ సర్వీస్ రాష్ట్రంలోని తొలిసారిగా పైలెట్ షోరూమ్ ని పోచంపల్లి ను ఏర్పాటు కోసం కృషి చేసిందని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా నేషనల్ సర్టిఫికెట్ హోల్డర్ తడక రమేష్ ను ఎంపిక చేసి షో రూమ్ కు కావలసిన సాయ సహకారాలు అందించాలనిఆయన తెలిపారు. కాగా ఈ షో రూమ్ లో రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ దొరకని చేనేత వస్త్రాలన్నీ దొరికే విధంగా ఏర్పాటు చేయనున్నామని ఆయన అన్నారు. చేనేత కళావైభవం కోసం నిరంతరం కృషి చేస్తామని ఆయన కోరారు.కార్యక్రమంలో పేరుతో పాటు చేనేత జోలి ఏడి శ్రీనివాస్, చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి, చేనేత రాష్ట్ర నాయకుల తడక వెంకటేష్, దాసరి మల్లేష్, పాల్గొన్నారు.

### వినాయక చతుర్థి వేడుకలు

# అన్నదమ్ముల్లా నిర్వహించాలి





**మిర్యాలగూడ నవభూమి ఆగస్టు 22:-** మిర్యాలగూడ నియోజకవర్గంలో వినాయక చతుర్థి నవరాత్రి వేడుకలు అన్ని మతాల వారు అన్నదమ్ముల్లా ఆదర్శంగా నిర్వహించి రాష్ట్రంలోనే మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. వినాయక చతుర్థి నవరాత్రులు, నిమజ్జనం సందర్భంగా గురువారం స్థానిక సబ్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాలు ఘనంగా నిర్వహించసలంటే ఏమి చేస్తే బాగుంటుందని ఆలోచించాలన్నారు. మైనారిటీ ముస్లిం, క్రైస్తవులు అన్ని మతాల వారు అన్నదమ్ముల్లా పాల్గొని ఆదర్శంగా నిలవాలని ఆయన కోరారు. ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని ఆయన కోరారు. నవరాత్రి వేడుకల్లో, వినాయక నిమజ్జన కార్యక్రమాలలో అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండాలని నల్లగొండ అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ కోరారు. మిర్యాలగూడ డివిజన్ లో వందలాది విగ్రహాలు ఏర్పాటు చేసే అవకాశం ఉందని ఆయన అన్నారు. నవరాత్రులు, నిమజ్జనం కార్యక్రమంలో నిర్వాహకులు, రెవిన్యూ, పోలీసు, విద్యుత్, మునిసిపల్, ఆర్ అండ్ బి, నీటిపారుదల, పంచాయతీ రాజ్ అధికారులు సమన్వయంతో పని చేయాలని కోరారు. డివిజన్ లోని 5 ప్రాంతాల్లో గణేష్ నిమజ్జన పాయింట్లు ఏర్పాటు చేశామన్నారు. దామరచర్ల మండలం వాడపల్లి కృష్ణా నది, వేములపల్లి మండల కేంద్రం నాగార్జునసాగర్ ఎడమ కాల్వ, అనుముల మండలం ఎడమ కాల్వ 14వ మైలు వద్ద, సాగర్ డ్యాం దిగువన నిమజ్జన కేంద్రాలు గుర్తించామని, వినాయక భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎంపిడిఓలు ఏర్పాట్లు చేయాలని కోరారు. విద్యుత్ శాఖ సిబ్బంది పూర్తి సహకారమందిస్తారని డివిజనల్ ఇంజనీర్ ఎం. శ్రీనివాసచారి అన్నారు. అదేవిధంగా గణేష్ నవరాత్రులు సందర్భంగా డిజెలు ఉపయోగించవద్దని డిఎస్పీ కె.రాజశేఖర్ రాజు నిమజ్జనం సందర్భంగా పోలీసులు పూర్తి స్థాయిలో బందోబస్తు నిర్వహిస్తారని ఆయన అన్నారు. నిమజ్జనం ప్రదేశాల్లో బారికేడ్లు ఏర్పాటు చేస్తామని ఆర్ అండ్ బి డిఇఇ అన్నారు. నిమజ్జన ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ కేసా రవి అన్నారు. సమావేశంలోహిందు ఉత్సవా కమిటి ప్రధాన కార్యదర్శి రేపాల పురుషోత్తంరెడ్డి, బిఎస్పీ కె. రమేష్, ముస్లిం మత బోధకులు మౌలానా మగ్దుం, మౌలానా జావెద్, చిన్న మస్జీద్ అధ్యక్షుడు ఎండి.హాఫీజుద్దీన్, ఖుర్బాన్ అలీ, మొయినుద్దీన్, తహసీల్దార్లు సురేష్ కుమార్, జవహర్, పుష్పలత, సరోజ పావని, రాగ్యనాయక్, %శ్రీ%ఎంపిడీఓలు ఎం.శేషగిరిశర్మ, డి.జితేందర్ రెడ్డి, ఉమాదేవి, రూరల్ సీఐ పిఎండి ప్రసాద్, ఫైర్ ఆఫీసర్ యాదగిరిలు పాసల్గొన్నారు.

### రేపు హైదరాబాదులో జరిగే

# మహాధర్నా జయప్రదం చేయండి



**మహబూబాబాద్ టౌన్ ఆగస్టు 21, నవభూమి ప్రతినిధి:** ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 23న హైదరాబాదులో నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయడంలో భాగంగా జిల్లా కేంద్రంలోని బాలికోన్నత పాఠశాలలో సన్నాహక సమావేశము ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మల్లారెడ్డి, టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కవిత మాట్లాడుతూ చాలాకాలంగా పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో మూడు దశల పోరాట కార్యక్రమాన్ని తీసుకున్నదని అందులో భాగంగా జులై 23 24 తేదీలలో మండల స్థాయిలో తాసిల్దార్లకు మెమోరాండాలు ఇవ్వడం జరిగిందని, ఆగస్టు 5వ తేదీన జిల్లా కేంద్రాలు భారీ ఎత్తున ధర్నా కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. అయినప్పటికీ ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకుపోవడం బాధాకరమని అన్నారు.ఎన్నికలలో హామీ ఇచ్చినట్లుగా ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పట్ల గత ప్రభుత్వ నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తూ ప్రభుత్వ ఏర్పాటయి 19 నెలలు పూర్తికావస్తున్న సమస్యల పరిష్కారంలో ఎటువంటి చర్యలు తీసుకోకుండా ఉద్దేశపూర్వకంగానే తాత్సారం చేస్తుందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఉద్యోగ ఉపాధ్యాయులకు ఎన్నో హామీలు ఇచ్చి గెలిచి ప్రభుత్వం ఏర్పడగానే పెండింగ్ డి ఎ లను ప్రకటిస్తామని, ఆరు నెలల్లో పిఆర్సి అమలు ,ఈ కుబేర్ లో పెండింగ్ బిల్లులన్నిటిని క్లియర్ చేయడం, సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయడం లాంటి వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన ఈ ప్రభుత్వం ఇప్పటివరకు ఏ ఒక్కటి అమలు చేయలేదని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్రంలో నూతన జిల్లాలకు డిఈఓ పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్కు డిప్యూటీ ఈఓ, నూతన మండలాలకు యంఈఓ పోస్టులను మంజూరు చేయాలని, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్ను రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయలని, ఉపాధ్యాయుల పెన్షనర్ల, వివిధ రకాల బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ప్రాథమిక పాఠశాలలకు 5571 పియస్ హెచ్యం పోస్టులను మంజూరు చేయాలని, 317 జిఓ బాధిత ఉపాధ్యాయులకు స్థానికత ఆధారంగా సొంత జిల్లాలకు తీసుకురావాలని కోరారు.గురుకుల టైం టేబుల్ సవరించాలని, కెజిబివి, మోడల్ స్కూల్స్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలని, కే జి బి వి, యూ ఆర్ ఎస్, సమగ్ర శిక్ష, కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని, మోడల్ స్కూల్, గురుకుల సిబ్బందికి 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, అన్ని జిల్లాలకు శానిటేషన్ గ్రాంట్స్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాదులో నిర్వహించే మహాధర్న కార్యక్రమంలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు షేక్ యాకూబ్, బలాస్టి రమేష్, చుంచు శ్రీశైలం, మైస శ్రీనివాస్ ,బొల్లం శ్రీనివాస్, రాచకొండ ఉపేందర్, హరి నాయక్, రాజశేఖర్, రామలింగారెడ్డి, గుండ్ల విజయ్ కుమార్, సజ్జనము విద్యాసాగర్, వై యాకయ్య, ప్రవీణ్ కుమార్, సంజీవ, కృష్ణమూర్తి, మంజుల, జబర్ లాల్, వీరభద్రం, సోమేశ్వర్, మంగీలాల్, చిందం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ది మిర్యాలగూడ రియల్ ఎస్టేట్ మీడియేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పూర్తి కార్యవర్గం

### అధ్యక్ష, కార్యదర్శులుగా ఆకుమర్తి వెంకటేశ్వర్లు, సాజిద్



**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 21:-** ది మిర్యాలగూడ రియల్ ఎస్టేట్ మీడియేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పూర్తిస్థాయి నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణంలోని స్థానిక హౌసింగ్ బోర్డ్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎన్నిక నిర్వహించారు. ఈనెల 16న నూతన కమిటీకి అధ్యక్షుడిగా ఆకుమర్తి వెంకటేశ్వర్లును ఏకగ్రీవంగా ఎన్నుకోగా, మిగిలిన కమిటీని గురువారం ప్రకటించారు. ప్రధాన కార్యదర్శిగా ఎండి సాజిద్, ఉపాధ్యక్షులుగా చిలుముల నరసింహ, షరీఫ్, దైదపద్మారెడ్డి, నాగునాయక్, కార్యదర్శులుగా మన్సూర్, శంకర్, అన్వర్, వెంకటేశ్వర్లు, కోశాధికారిగా కోమల హరి, కార్యవర్గ సభ్యులుగా శంభయ్య, మోయిజ్, పుట్టపాక శ్రీను, భధ్యానాయక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ మీడియేటర్ల సంక్షేమానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ కృషి చేస్తామన్నారు. ప్రభుత్వపరంగా హెల్త్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో సాధిస్తామన్నారు. కార్యక్రమంలో పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం గుర్తు తెలియని వ్యక్తిని ఢీ కొనడంతో మృతి



**మిర్యాలగూడ నవభూమి,ఆగస్టు 22:-** మిర్యాలగూడ మండలం కొత్త గూడెం గ్రామం వద్ద నార్కట్ పల్లి - అద్దంకి గురువారం తెల్లవారుజామున సుమారు 3 గంటల సమయంలో ఒక గుర్తు తెలియని వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో మరణించాడు. రూరల్ ఎస్ఐ ఎం. లక్ష్మయ్య అందించిన వివరాల ప్రకారం సుమారు 30 నుండి 35వయస్సున్న వ్యక్తి తెలుపు రంగు అంగి, నలుపు రంగు ప్యాంటు ధరించి కొత్తగూడెం జంక్షన్ దగ్గర స్టేట్ హైవే- 2 పైన రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీ కొనగా, అతని ఎడమకాలుకు బలమైన గాయమై విరిగిపోయినది, అతనిని 108 అంబులెన్స్ లో మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో చనిపోయినాడన్నారు. వ్యక్తి ఆచూకీ గాని, గుర్తుపట్టిన వారు గాని ఎవరైనా ఉన్నట్లయితే నెంబర్ నకు తెలియజేసి సమాచారం అందించాలని కోరారు.

## వనమహోత్సవం కార్యక్రమం



**నేరేడుచర్ల ఆగస్టు21 నవభూమి ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ముందు భాగంలో .వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మరియు మున్సిపల్ డిపార్ట్మెంట్ మేనేజర్ నేరేడుచర్ల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ విద్యార్థులు పాల్గొన్నారు

## నేరేడుచర్ల పట్టణ మరియు గ్రామాల్లో పారిశుద్ధ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**నేరేడుచర్ల ఆగస్టు21 నవభూమి ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడు చర్ల మండల నేరేడుచర్ల పట్టణ మరియు గ్రామాల్లో పారిశుద్ధ సమస్యలను వెంటనే పరిష్కరించాలి. సిపిఐ( ఎంఎల్ )మాస్ లైన్ హుజూర్నగర్ డివిజన్ కమిటీ. తేదీ 21 8 2025 రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈరోజు నేరేడుచర్ల మండలం కేంద్రంలో గల ఎంపీడీవో ఆఫీస్ లో వినతి పత్రం అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వాస పల్లయ్య మాట్లాడుతూ గ్రామపంచాయతీలు మరియు మునిసిపాలిటీ సంబంధించిన ప్రభుత్వ స్థానిక సంస్థల నిధులు మంజూరు చేసి గ్రామాల్లో పారిశుధ్యం అధ్వానంగా ఉండి మురికి కాలువలు శుభ్రం చేయకపోవడం వలన దోమలు మరియు ఈగలు దుర్వాసన విపరీతంగా పెరిగి అనారోగ్యాలకు ప్రజలు గురవుతున్నారు. కాబట్టి ఎంపీడీవో గారు తక్షణమే చర్యలు తీసుకొని నిధులు మంజూరు చేయాలని హుజూర్నగర్ డివిజన్ కార్యదర్శి వాసపల్లయ్య ఎంపీడీవో ఆఫీస్ లో ఈరోజు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి సయ్యద్ హుస్సేన్, వ్యవసాయ రైతు కూలి సంఘం జిల్లా నాయకులు అంబటి బిక్షం, టి యు సి ఐ జిల్లా నాయకులు షేక్ రజాక్, పి వై ఎల్ జిల్లా నాయకులు ఉబ్బపల్లి సైదులు, నియోజకవర్గ నాయకులు వడ్లకొండ వెంకటేశ్వర్లు, పిఓడబ్ల్యు జిల్లా నాయకులు చందనబోయిన లక్ష్మి వేమునూరు పావని, నియోజకవర్గ ఉపాధ్యక్షులు సయ్యద్ రేష్మ, సిరికొండ శ్యామల, %ఫ్ఞ% నాగేంద్ర తదితరులు పాల్గొనడం జరిగింది.



## వ్యాసనాల బారిన పడొద్దు




**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 22:-** ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల ప్రకారం సిఐ కరుణాకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆదేశాలతో స్థానిక సంతోష్ నగర్ శివాని హైస్కూల్లో విద్యార్థులకు మిర్యాలగూడ షీ టీమ్ వారు మహిళలు, యువతులు, విద్యార్థినిలు, ఉద్యోగిణులకు సమాజంలో ఇంటా బయట బడిలో గుడిలో వీధిలో వారు ఎదుర్కుంటున్న కీచకుల లాంటి పోకిరి గాళ్ల, అవార గాళ్ళ నుండి తాగు బోతుల నుండి, డ్రగ్గిస్టుల నుండి ఇలా చెడ్డ మగ వారందరి నుండి ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారాల గురించి వివరించారు. భవిష్యత్తు వారి బాగోగుల గురించి అనేక విషయాలు మగ పిల్లలు త్రాగు బోతులు గాకుండా మత్తుకు బానిసలు కాకుండా చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా దాదాగిరిలకు పోయి రౌడీలు, గుండాలుగా మారకుండా మంచి పౌరులుగా మంచి కుమారులుగా, కుమార్తెలుగా మంచి మార్గంలో నడుచుట కొరకు షీటీంను ఎలా ఉపయోగించుకోవాలి, వారి ద్వారా సమస్యను ఎలా పరిష్కరించుకోవాలన్నారు. డయల్ 100 కాల్ ఏ సమయంలో ఉపయోగించుకోవాలి దాని ప్రాధాన్యత ఉపయోగాల గురించి సమాజంలో జరుగుతున్న సోషల్ మీడియాలో జరుగుతున్న అనేకమైన మోసాల గురించి యువత మత్తు మందులకు బానిసలై జీవితం ఎలా నాశనం చేసుకుంటున్నారో తల్లిదండ్రులు ఎంత బాధ పడుతున్నారో ఎవరు బాగు చేయలేని విధంగా వ్యసనాలకు గురైన కుటుంబాలు వీధిన పడుతున్నాయన్నారు. అలాంటి కుటుంబాల వల్ల అందరికీ బాధే కలుగుతుంది అలా కాకుండా ఎలా ఉంటే మంచిదో ఎలా సహాయం పొందాలో అన్ని అంశాల గురించి పోలీస్ షీటీమ్ వారు చెప్పిన మాటలు విని భవిష్యత్తును చక్క బెట్టుకోవాలన్నారు. మారుతున్న పరిస్థితుల కనుగుణంగా మనం మారి జీవితాలను ఎలా చక్క బెట్టుకోవాలో సక్రమ మార్గంలో ఎలా జీవించాలో అనేక అంశాల గురించి హైస్కూలు విద్యార్థులకు ఏఎస్ఐ నందిపాటి ప్రభాకర్, హెచ్.రవీందర్ విద్యార్థులకు అనేక అంశాల పై అవగాహన కల్పించారు.

## దామరచర్ల మండలంలోని 2 ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్

### ఎంఈఓ బాలాజీ నాయక్



**మిర్యాలగూడ నవభూమి ఆగస్టు 21:-** దామరచర్ల మండలంలో రెండు ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్ నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి మాలోతు బాలాజీనాయక్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల నర్సాపురం, పెద్దతండలలో ప్రీ ప్రైమరీ తరగతులు నిర్వహించుటకు ప్రభుత్వ అనుమతులు వచ్చాయని ఆయన తెలిపారు. 3 నుండి 5 సంవత్సరాల లోపు విద్యార్థులను నమోదు చేసుకుంటామన్నారు. అంగన్వాడి ఆయాల సంరక్షణలో బోధనోపకరణాల ద్వారా ఆకర్షణీయ తరగతి గదిలో కృత్యాధార బోధన అందించుటకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు

## మోదుగులగూడెం జెడ్పిహెచ్ఎస్‌లో ఎన్ఎంఎంఎస్ పుస్తకాల పంపిణీ

### స్ఫూర్తి ఫౌండేషన్ - నేబ్రాస్కా తెలుగు సేవా సమితి ఆధ్వర్యంలో కార్యక్రమం



**మహబూబాబాద్ టౌన్ ఆగస్టు 21,** నవభూమి ప్రతినిధి: కురవి మండలంలోని జెడ్పీహెచ్ఎస్ మోదుగులగూడెం పాఠశాలలో ఎన్ఎంఎంఎస్ పరీక్షలకు సిద్ధమవుతున్న 8వ తరగతి విద్యార్థులకు గురువారం పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని స్ఫూర్తి ఎడ్యుకేషన్ ఫౌండేషన్, తెలుగు సేవా సమితి ఆఫ్ నేబ్రాస్కా సంస్థలు సంయుక్తంగా నిర్వహించాయి. కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయులు ఎం. సత్యనారాయణ చారి మాట్లాడుతూ, స్ఫూర్తి ఫౌండేషన్ చేస్తున్న ఈ సహాయ కార్యక్రమం అభినందనీయమని, విద్యా అవకాశాల్లో పేద విద్యార్థులు వెనుకబడకుండా ముందుకు సాగేందుకు ఇది తోడ్పడుతుందని పేర్కొన్నారు. సంస్థ వ్యవస్థాపకులు ఆర్. శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్ఎంఎంఎస్ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఇంటర్మీడియట్ వరకు ఏడాదికి రూ. 12,000 చొప్పున కేంద్ర ప్రభుత్వం అందజేసే స్కాలర్‌షిప్ లభిస్తుందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని గమనించి పట్టుదలతో చదివి విజయాన్ని సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణయ్య, సభ్యులు వీరిశెట్టి వినోద్, ఉపాధ్యాయులు సలీం, రమేష్, శ్రీరాములు, వెంకన్న, సునీల్, విష్ణు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బి జోన్ వర్తక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**రామకృష్ణాపూర్-నవభూమి:** పట్టణంలోని స్థానిక బిజోన్ సెంటర్ వర్తక సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం శ్రీలక్ష్మి గణేష్ మండపం వద్ద వర్తక సంఘం సభ్యులు ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షునిగా ఆడేపు కృష్ణ కుమార్, ప్రధాన కార్యదర్శి కొండ కుమార్, కోశాధికారి ఎముల దేవేందర్ రెడ్డి,సహాయ కార్యదర్శి గోక శ్రీనివాస్, ప్రచార ప్రతినిధి పరికిపండ్ల రాజు, గౌరవ అధ్యక్షులు పాలకుర్తి గంగాజలం,గౌరవ సలహాదారులు ఆడెపు లక్ష్మణ్, వెంగళదాసు సత్యనారాయణ, బత్తుల శ్రీనివాస్,ఆడెపు తిరుపతి, ఉపాధ్యక్షులు గుండా రమేష్ కేతుపల్లి నారాయణరెడ్డి కొక్కుల సతీష్ గడ్డం శ్రీనివాస్, బండి మల్లేష్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కృష్ణ మాట్లాడుతూ వర్తక సంఘం సభ్యుల సమస్యల పరిష్కారానికి తోడ్పడతానని,వర్తక సంఘం బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## రంగవరం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన

### గ్రామపంచాయతీ కార్యదర్శి,కాంగ్రెస్ నాయకులు బిచ్చన్న సాగర్

**వీపనగండ్ల ఆగస్టు 22 నవభూమి:** వీపనగండ్ల మండలం రంగవరం గ్రామంలో తెలంగాణ ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా, రంగవరం గ్రామానికి మంజూరు అయినా ఇండ్లకు గ్రామపంచాయతీ కార్యదర్శి జీవిత ఆధ్వర్యంలో భూమి పూజ చేసి శంకుస్థాపన చేయడం జరిగినది, ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు బిచ్చన్న సాగర్ మాట్లాడుతూ,,, కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే రఘు వర్ధన్ రెడ్డి , మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎం రాజశేఖర్ మరియు కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ కార్యకర్తలు శ్రీనివాసరెడ్డి, బాలరాజు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరైన లబ్ధిదారులు బోరెల్లీ శిరీష, అడ్డకుల భారతి, తదితరులు పాల్గొన్నారు



## కేంద్రం నడుము వంచుతున్నందుకే యూరియా కొరత




**సిరిసిల్ల ఆగస్టు21 నవభూమి బ్యూరో:** తెలంగాణా రాష్ట్రం బిసి బిల్లు 42శాతం అడిగినందుకు దొంగ ఓట్లు బయటపెట్టినందుకు రైతులకు యూరియా కొరత పెట్టుంది సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీ సమీక్షసమావేశంలో ఎమ్మెల్సీఅద్దంకి దయాకర్ పాల్గొన్నారు. ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రం లో ఉన్న బీజేపీ దొంగ ఓట్లతో అధికారం లోకి వచ్చిన విషయాన్ని ప్రతి పక్ష నాయకుడు రాహుల్ గాంధీ వీడియో బయట కు తీశరానే అక్కసు తో యూరియా కొరత స్పృష్టించి కాంగ్రెస్ ప్రభుత్వన్ని బదనాం చేయాలనీ చూస్తున్నారని అన్నారు తెలంగాణా రాష్ట్రం లోని ఉమ్మడి కరీంనగర్ జిల్లా లోనే యూరియా ఫ్యాక్టరీ ఉన్న కేంద్ర ప్రభుత్వ అధీనం లో ఉంది కాబట్టి ఇక్కడ యూరియా కొరత స్పృష్టించాలని చూస్తుంది అయినా రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. సిరిసిల్ల శాసనసభ్యులు కేటీఆర్ గత 10సంవత్సరాలనుండి మంత్రిగా ఉన్నాడు యూరియా ఎవరి పరిధిలో ఉన్నది తెలిసిన కూడ రైతులకు ఒక భయనక వాతావరణం స్పృష్టించి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నాడన్నారు. తెలంగాణా ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి రైతులకు ఎల్లవేళలా కాపాడుకుంటూ వస్తున్నాడనారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్య సమీక్షా సమావేశంలో %ఎశ్రీఎ% మాట్లాడుతూ గత ఎన్నికల్లో బిజెపి తో పొత్తు కుదుర్చుకున్నది తెరాస అందుకే బీజేపీ తో కొట్లాడకుండాతెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం నీ అబసుపాలు చేయాలనీ చేస్తున్న నీ కుట్ర నీ ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందాన్నారు,బీజేపీ తో ఒప్పందం ఉంది కాబట్టే బీజేపీ తో దోస్తీ కాంగ్రెస్ తో కుస్తీ చేస్తున్నావ్ అయినా ఏ కాంగ్రెస్ కార్యకర్త కూడా భయ పడకుండా నీ తెరాస బండరాన్ని ప్రజలకు వివరించాలని కోరారు,కాంగ్రెస్ పార్టీ లో కష్ట పడి పని చేసే ప్రతి నాయకున్ని ఏదొఒక పదవి ఇవ్వాలని ఈ సమీక్షా సమావేశం ఉద్యేశం అన్నారు. సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇయ్యాలా కేటీఆర్ హరీష్ రావు లు కాంగ్రెస్ పార్టీ నీ అబసుపాలు చేసి గద్దె ఎక్కాలని చూస్తున్నారు మిమ్మల్ని నమ్మే పరిస్థితి లో ప్రజలు లేరు ఇక్కడ అధికారం కోసం వెన్నుపోటు పొడిచి గద్దె నెక్కింది నువ్వు కదా కేటీఆర్ అని అన్నారు. బీజేపీ తో తెరాస పొత్తు లేకుంటే ఎందుకు బీజేపీ మీద ధర్నాలు చేయడం లేదు అన్నారు. బీజేపీ అంటే ఈ డి ఈ ఈ డి అంటే భయం కాబట్టే బీజేపీ తో కొట్లాడలేక రైతులను రెచ్చ గొట్టి పబ్బం గడుపుతున్నావున్నారు. అందుకే మొన్న ఎన్నికల్లో తెరాస కు గుండు సున్న వచ్చిన స్పందించని తెరాస బీజేపీ తో కుమ్మక్కు అయినారు కాబట్టే నీ చెల్లి కల్వకుంట్ల కవిత బయటకు వచ్చిందన్నారు. తెరాస ప్రభుత్వ హయాంలో ప్రజల ఆస్థి లక్షల కోట్లు కూడ గట్టుకున్నారు కాబట్టే బీజేపీ తో యుద్దానికి రాలేకపోయారు ఎక్కడ తెరాస ఆస్తులు బయట పెడుతుందొ అని కెసిఆర్ కేటీఆర్ రాజకీయ ఎత్తుగడలువేసి రైతులను రెచ్చ గొట్టాలని యూరియా పై అసత్య ప్రచారాలు చేసుకొని పబ్బం గడుపుతున్నరన్నారు. నిజగానే నీకు కేటీఆర్ కు రైతులపై ప్రేమ ఉంటే మొన్న ఢిల్లీలో జరిగిన బిసిలకు 42%రిజర్వేషన్ కు ఎందుకు మద్దతూ తెలుప లేదోతెలంగాణా ప్రజలకి సమాధానం చెప్పాలన్నారు. ఎందుకంటే కాళేశ్వరం కూలిన వ్యవహారం లో కెసిఆర్ లక్షల కోట్లు అక్రమంగా సంపాదించిది బయట పడుద్ది అనే బీజేపీ తో దోస్తీ చేస్తున్నాడన్నారు.

ఈ కార్యక్రమంలో దయాకర్, వేములవాడ శాసన సభ్యులు ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్, సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి, వివిధ మండలాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జులు, చేర్మెన్ లు కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాల్లు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

### గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా

## భద్రత ఏర్పాట్లు చేయాలి

- జిల్లాలో డి.జేలు,అధిక శబ్దాలు చేసే సౌండ్ సిస్టంలపై పూర్తి స్థాయిలో నిషేధం
- జాతీయ మెగా లోక్ ఆధాలత్‌పై ప్రజల్లో అవగాహన కల్పించాలి
- నేర సమావేశంలో జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే ఐపిఎస్



**సిరిసిల్ల ఆగస్టు 21 నవభూమి బ్యూరో:** ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... జిల్లాలో పోలీస్ స్టేషన్ల యొక్క పనితీరును,కేసుల చేదనలో సాధించిన పురోగతిని అంచనా వేసుకుంటూ రానున్న కాలంలో దృఢ నిశ్చయతో పనిచేయాలని అధికారులకు సూచించారు. పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. డిఎస్పి లు,సి.ఐ లు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్లను తరచు సందర్శిస్తూ నమోదైన వివిధ రకాల కేసులు యొక్క స్థితిగతులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సంబంధిత ఎస్.ఐలకు కేసుల దర్యాప్తు కు సంభందించి సూచనలు ఇవ్వాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రధాన రహదారులపై ధర్నాల పేరుతో ప్రజారవాణాకు, సామాన్య ప్రజానికానికి ఇబ్బందులు కలిగిస్తే కేసులు నమోదు చేయాలన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, పెట్రోలింగ్ చేసే సమయంలో, అనుమానిత వ్యక్తులను,పాత నేరస్తులను,రౌడి షీటర్స్ ని తనిఖీ చేయాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజు వాహనాల తనిఖీ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి వారిపై కఠినంగా వ్యవహరించాలన్నారు. జిల్లాలో గంజాయి సరఫరా చేసే మూలాలను, కీలక వ్యక్తులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి అక్రమ రవాణా పకడ్బందీగా నియంత్రించాలన్నారు. అక్రమ కార్యకలాపాలు అయిన మట్కా, ఇసుక అక్రమ రవాణా, పేకాట,గుడుంబా, రైస్, వాటి పై నిఘా ఉంచి దాడులు నిర్వహించి అరెస్ట్ చేయాలని సూచించారు. సెప్టెంబర్ 13 న జరిగే జాతీయ మెగా లోక్ ఆధాలత్ ని ప్రజలు సద్వినియోగం చేసుకునేల అవగాహన కల్పించాలని,గుర్తించిన పెండింగ్ కేసులల్లో అన్ని పరిష్కరం అయ్యే విధంగా ప్రతి అధికారి కృషి చేయలని సూచించారు. గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా భద్రత ఏర్పాట్లు చేయాలి రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గణేష్ మండపాల నిర్వాహకులతో ఎస్.ఐ లు,ఇన్ స్పెక్టర్లు ముందుగానే సమావేశమై ఏర్పాట్లపై సమీక్షించాలన్నారు. గణేష్ వేడుకల్లో ఎక్కడా శాంతిభద్రతల సమస్య రానివ్వవద్దని,ఈవిషయంలో అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. విగ్రహాల ప్రతిష్టపన నుండి నిమార్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవ కమిటీలతో సమన్వయం చేసుకుంటూ అప్రమత్తంగా ఉండాలన్నారు. మండలాల వారిగా నిమార్జనం జరిగే ప్రదేశాలను గుర్తించి భద్రత ఏర్పాట్లు చేయాలన్నారు. గణేష్ మండపాల వద్ద, శోభాయాత్రలో డి.జే లకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతి లేదు.. గణేష్ మండపాల వద్ద,శోభాయాత్రలో నిబంధనలు విరుద్ధంగా డి.జే లు,అధిక శబ్దాలు చేసే సౌండ్ సిస్టంల పై పూర్తి స్థాయిలో నిషేధం ఉందని,నిబంధనలు విరుద్ధంగా ఏర్పాటు చేస్తే డి.జే యజమానులతో పాటు మండపాల నిర్వహకులపై కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరం మేరకు చిన్న స్పీకర్లు పోలీస్ వారి అనుమతితో ఏర్పాటు చేసుకోలన్నారు.. ఈసమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ లు,ఆర్.ఐలు,ఎస్.ఐ కు ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## అమనగల్ జెడ్పీహెచ్ఎస్‌లో ఎన్ఎంఎంఎస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం

**మహబూబాబాద్ టౌన్ ఆగస్టు 21, నవభూమి ప్రతినిధి:** మహబూబాబాద్ మండలంలోని అమనగల్ జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో ఎన్ఎంఎంఎస్ పరీక్షలకు హాజరయ్యే 8వ తరగతి విద్యార్థులకు బుధవారం పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని స్ఫూర్తి ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ, తెలుగు సేవా సమితి ఆఫ్ నేబ్రాస్కా సంయుక్తంగా నిర్వహించాయి. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎం.డి. ఫహీం మాట్లాడుతూ, స్ఫూర్తి ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ, తెలుగు సేవా సమితి ఆఫ్ నేబ్రాస్కా వారు పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి అందిస్తున్న మద్దతు ఎంతో ప్రశంసనీయం అని, గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు అవసరమైన వనరుల కొరత ఉండే సందర్భాల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు విద్యార్థులపై సానుకూల ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. సమర్థవంతమైన అధ్యయనానికి పుస్తకాలు వంటి సహాయక వనరులు ఎంతో అవసరం అయినప్పటికీ, అవి అందుబాటులో లేక విద్యార్థులు ఎదుర్కొనే ఇబ్బందులను అర్థం చేసుకుని ముందుకొస్తున్న సేవా సంస్థల ఔదార్యం ప్రశంసించదగినదని తెలిపారు. విద్యారంగానికి తమవంతు సహకారం అందిస్తూ నిస్వార్థంగా పనిచేస్తున్న స్ఫూర్తి ఫౌండేషన్‌కు పాఠశాల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ విధంగా కొనసాగుతున్న సహకారం మరెన్నో విద్యార్థుల జీవితాలను మార్చే మార్గంగా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆర్. శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, పేద విద్యార్థులకు అన్ని విధాలుగా సహాయం అందించాలన్న ఉద్దేశంతో పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ఎన్ఎంఎంఎస్ పరీక్షలో విజయం సాధించిన విద్యార్థులకు ఇంటర్మీడియట్ వరకు ప్రతి సంవత్సరం రూ. 12,000 చొప్పున కేంద్ర ప్రభుత్వం స్కాలర్‌షిప్ అందజేస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విద్యాభ్యాసంలో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణయ్య, సభ్యులు వీరిశెట్టి వినోద్, ఉపాధ్యాయులు ఎం. దుర్గయ్య, పి. జనార్దన్, వి. శశిధర్, ఏ. రాధిక, కె. భారత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా స్వాగతించారు.







## సింగారం యుపిఎస్ పాఠశాలలో దాతల సహాయంతో విద్యా సేవా కార్యక్రమాలు



**మహబూబాబాద్ టౌన్ ఆగస్టు 21, నవభూమి ప్రతినిధి:** స్థానిక యు.పి.ఎస్. సింగారం పాఠశాలలో బుధవారం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా సింగారం గ్రామ వాస్తవ్యులు నెలకుర్తి మోహన్ రెడ్డి రూ. 13,000 విలువైన టీ-షర్టును పాఠశాల విద్యార్థులకు బహూకరించగా, పాఠశాల ఏఏపీసీ చైర్మన్ కొత్త లలిత, తన కుమారుడు కొత్త సందీప్ రెడ్డి గారి జ్ఞాపకార్థంగా రూ. 5,000 విలువైన విద్యా బొమ్మలను తరగతుల కోసం అందించారు. పాఠశాల అభివృద్ధిలో దాతల సహకారం ఎంతో కీలకమైందని, ఇలాంటి సేవాభావంతో ముందుకు వచ్చే దాతల సంఖ్య మరింత పెరగాలని పాఠశాల తరపున ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు అవసరమైన వనరులను అందించడంలో క్రియాశీలంగా పాలుపంచుకుంటూ, పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయం అందిస్తున్న దాతలకు ప్రధానోపాధ్యాయుడు బి. వినయ్ కుమార్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు డి. నరేష్, పి. శ్రీనివాస్, ఉపాధ్యాయినులు సిహెచ్. సబిత, యం. సునీతలు పాల్గొన్నారు. గ్రామ ప్రముఖులు దొంతరబోయిన నరేష్, దర్శనం లక్ష్మణ్, కోడి వేణు, మట్టగజం యాకన్న, సుధాకర్, రామన్నలతో పాటు గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గణపతి నవరాత్రులు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి



**రామకృష్ణాపూర్-నవభూమి:** పట్టణ ప్రజలు గణపతి నవరాత్రులను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని పట్టణ ఎస్ఐ జి రాజశేఖర్ సూచించారు. పట్టణంలో వినాయక విగ్రహాలు పెట్టేవారు తప్పనిసరిగా మండపాల పూర్తి వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయాలని,తద్వారా మండపాల వద్ద భద్రత, బందోబస్త్ నిర్వహించడం సులభతరం అవుతుందనీ తెలిపారు. దరఖాస్తుదారులు విగ్రహం ఏర్పాటు చేస్తున్న ప్రదేశం,మండపం ఎత్తు,విగ్రహం ఎత్తు,కమిటీ సభ్యుల పేర్లు,మొబైల్ నెంబర్లు,విగ్రహం ప్రతిష్టించే రోజు, నిమజ్జనం చేసే సమయం, నిమజ్జనానికి ఉపయోగించే వాహనం నెంబర్, డ్రైవర్ పూర్తి వివరాలు ఆన్లైన్లో ఖచ్చితంగా నమోదు చెయవలసి ఉంటుందనీ సూచించారు. మండపాల వద్ద తప్పనిసరిగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలనీ,నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తి చెయ్యాలనీ,విగ్రహాలు నిమజ్జనంకు వెళ్లే వారి తరలింపు కోసం పూర్తి కండీషన్ లో ఉన్న వాహనాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. గణపతి మండపాల వద్ద పూజ కార్యక్రమాల కోసం రాత్రి 10 గంటల వరకు తక్కువ శబ్దం వచ్చు స్పీకర్లను మాత్రమే వాడాలని,డిజె ల పై నిషేధం ఉన్నందున శోభయాత్ర సమయంలో ఎట్టిపరిస్థితిలో కూడ పెట్టవద్దని తెలిపారు. మండపాల వద్ద అనుకోకుండా అగ్నిప్రమాదం జరిగితే ముందస్తు జాగ్రత్తలో భాగంగా కనీసం రెండు భకేట్ల నీళ్లు,రెండు ఇసుక బస్తాలు,మంటలను ఆర్పేందుకు యాంటీ ఫైర్ ఎక్విప్మెంట్స్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. మండపాల వద్ద పేకాట ఆడటం, మద్యం సేవించడం, అన్యమతస్తులను కించపరిచేల ప్రసంగాలు చేయడం, పాటలు పాడటం చెయ్యరాదనీ తెలిపారు. మండపాల వద్ద అనుమానస్పదంగా ఏవైనా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు కనపడితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కు లేదా 100 నెంబర్ కు డయల్ చేసి చెప్పాలని తెలిపారు.

## ప్రజా సమస్యలపై తహసీల్దార్‌ను కలిసిన బీజేపీ నేతలు

**పాపన్నపేట ఆగష్టు21:నవభూమి:** మండల వ్యాప్తంగా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం తహశీల్దార్ సతీష్ కుమార్ కి సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బిజెపి మండల శాఖ అధ్యక్షుడు వడ్ల సంతోష్ చారి మాట్లాడుతూ.. కొత్తపల్లి వంతెన వద్ద తారు రోడ్డు రామతీర్థం వంతెన వద్ద అనుసంధాన రోడ్డు, ఏడుపాయలతో పాటు ఆయా గ్రామాల్లో వీధి దీపాలు, పారిశుధ్య నిర్వహణ సరిగా నిర్వహించాలన్నారు. చిత్రియాల నుండి నామపూర్ మీదుగా పాపన్నపేట వరకు తారు రోడ్డు నిర్మించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈ సమస్యలను పరిష్కరించని పక్షంలో రాబోయే రోజుల్లో బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ప్రజలకు అండగా పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ జిల్లా నాయకులు బికొండ రాములు మండల ప్రధాన కార్యదర్శులు గొల్ల నాగభూషణం, లక్ష్మణరావు ఉపాధ్యక్షులు కోలల మల్లేశం, బొక్కల భాగయ్య ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులు వడ్ల బాగేష్ గిరిజన మోర్చా అధ్యక్షులు ప్రకాష్ నాయక్ బిజెపి సీనియర్ నాయకులు నారాయణ, శంకరయ్య సుధాకర్, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.





నవభూమి
www.navabhoomi.in
7
హైదరాబాద్
శుక్రవారం
22 । ఆగస్టు । 2025

# సిరిసిల్ల ప్రభుత్వ మెడికల్ కళాశాలకు దేహదానానికి ముందుకొచ్చిన అధ్యాపకులు, సామాజిక కార్యకర్త

**సిరిసిల్ల ఆగస్టు 21 నవభూమి బ్యూరో:** ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కనక శ్రీ విజయ రఘునందన్ గారి ఆధ్వర్యంలో సిరిసిల్ల ప్రభుత్వ మెడికల్ కళాశాలకు అధ్యాపకులు వారి మరణానంతరం దేహదానం (బాడీ డొనేషన్) చేస్తామనీ అంగీకార పత్రాలు మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి జాటోత్ గారికి అందించారు.అనంతరం రాజేశ్వరి గారు దేహదానం దాతలకు సర్టిఫికెట్లు అందించారు.ఈసందర్భంగా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి గారు మాట్లాడుతూ దేహదానం (బాడీ డొనేషన్) చేయడం అనేది ఒక పవిత్రమైన కార్యమన్నారు. చనిపోయిన తర్వాత కాల్చడమో, పూడ్చడమో చేస్తారనీ అయితే మెడికల్ కళాశాలకు దేహదానం చేయడం ద్వారా వైద్య విద్యార్థులకు పరీక్షలు నిర్వహించడానికి, పరిశోధనకు, జ్ఞానాభివృద్ధికి, ఉపయోగపడుతుందనీ అంగీకార పత్రాలు అందించిన దాతలను అభినందించారు. కనకశ్రీ విజయరఘునందన్ కుటుంబం స్ఫూర్తితో వీరందరూ దేహదాన పత్రాలు అందించడం అభినందనీయం అన్నారు. అంగీకార పత్రాలు అందించిన వారిలో ప్రిన్సిపాల్ కనుక శ్రీ విజయ రఘునందన్, వాసరవేణి పర్శరాములు, చెన్నోజ్వల శశిధర్, గుమ్మడి మురళి, గుమ్మడి స్వప్న, సామాజిక కార్యకర్త దుంపెన రమేష్ లు ఉన్నారు. మెడికల్ కళాశాలకు బాడి డొనేషన్ చేసిన మొదటి ఆరుగురు ప్రభుత్వ జూనియర్ కళాశాలల అధ్యాపకులు కావడం విశేషం.ఇందులో ప్రిన్సిపాల్ జాటోతు రాజేశ్వరి ,అనాటమీ డిపార్ట్మెంట్ హెడ్ అన్వరున్నీస, డాక్టర్ అర్పిత, డాక్టర్ దివ్య, తదితరులున్నారు.



## సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



**రామకృష్ణాపూర్ -నవభూమి:** పట్టణంలోని స్థానిక మల్లికార్జున నగర్ కి చెందిన సంధ్యవేణి నాగమణికి మెదడులో నరం తెగి రక్తం గడ్డ కట్టడంతో కరీంనగర్ లోని కెల్విన్ హాస్పిటల్ లో అడ్మిట్ చేశారు.వారి కుటుంబ ఆర్థిక ఇబ్బందుల కారణంగా సిరి ఫౌండేషన్ ను సంప్రదించగా వారు దాతల ద్వారా సేకరించిన 12,150 రూపాయలను సిరి ఫౌండేషన్ సభ్యులు గురువారం వారి ఇంటికి వెళ్లి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిస్సహాయ స్థితిలో ఉండి సహాయం కోసం ఎదురు చూసే ప్రతి ఒక్కరికి సిరి ఫౌండేషన్ అండగా నిలుస్తుందని అన్నారు. నేటి యువత సేవా కార్యక్రమలలో ముందుడాలని నాగమణి గారి చికిత్స కోసం విరాళాలు అంధిచిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిరి ఫౌండేషన్ కార్య వర్గ సభ్యులు ఉప్పు శేఖర్, సంతోష్ కుమార్,స్థానిక నాయకులు అర్నె సతీష్, జీలకర మహేష్, సుధాకర్ పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో కంటి పరీక్ష శిబిరాన్ని నిర్వహించిన డాక్టర్ రాజశేఖర్



**వీపనగండ్ల ఆగస్టు 21 నవభూమి:** వీపనగండ్ల మండల కేంద్రంలో గురువారం నాడు మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో కంటి పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు. ఇట్టి కంటి పరీక్షలకు వివిధ గ్రామాల నుండి కంటి చూపు తక్కున్న ప్రజలు పరీక్ష శిబిరంలో పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో అప్టోమెట్రిస్ట్ రఘునందన,పారామెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌లో అంతరాయం

### తాగు నీటిని వేడి చేసి చల్లార్చి వడ పోసుకుని తాగాలని సూచన



**కాటారం,ఆగస్టు 21 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం లోని కోణంపేటలో గల మిషన్ భగీరథ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ లో నీటి శుద్ధికి అంతరాయం ఏర్పడినట్లు మిషన్ భగీరథ అధికారులు ఒక ప్రకటనలో తెలియజేసారు.గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా బీమ్ ఘనపూర్ చెరువులో మట్టి నీళ్లు రావడం వల్ల కోణంపేట లోని నీటి శుద్ధి కర్మాగారంలో అంతరాయం ఏర్పడిందని,అందువల్ల గ్రామాల్లోని ప్రజలందరూ మిషన్ భగీరథ వాటర్ ను తప్పని సరిగా వేడి చేసి,చల్లార్చి వడ పోసుకుని త్రాగాలని కాటారం మండల మిషన్ భగీరథ ఏఈఈ రాజశేఖర్ తెలియజేసారు.


## భాజపా జిల్లా కార్యదర్శిగా చౌదర్పల్లి సతీష్



**జనగామ నవభూమి ప్రతినిధి ఆగస్టు(21):** భాజపా జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగి%శీ%దని చౌధర్పల్లి.సతీష్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని భాజపా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ ఆధ్వర్యంలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు.పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసినందుకు గుర్తింపునిస్తూ జిల్లాపదవిరావడం ఎంతో సంతోషంగా ఉన్నదన్నారు ఈకమిటీలో లింగాల ఘణపురం మండలంమాణిక్యపురంగ్రామానికి చెందిన తనను జిల్లా కార్యదర్శిగా నియమించడం జరిగిందన్నారు. నమ్మకంతో తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు జిల్లా సీనియర్ నాయకులు, రాష్ట్ర నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నానని తెలిపారు.అదే విధంగా పార్టీ కార్యక్రమాలను ప్రజలకు అందుబాటులో చేరవేయడానికి ముందు వరుసలో ఉంటానని అహర్నిశలుపార్టీకోసం పని చేస్తానని తనపై ఉన్న నమ్మకాన్ని వమ్ముచేయకుండా ఎల్లవేళలా కాపాడుకుంటానని హామీనిచ్చారు.ఈసందర్భంగా తనతో పాటు నూతన కార్యవర్గంలో నియమితులైన వారందరికీ పేరు పేరునా ప్రత్యేక శుభాకాంక్షలు తెలియ జేశామన్నారు .

## భూభారతి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలి

**జనగామ నవభూమి ప్రతినిధి ఆగస్టు(21)** భూభరతి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని అధికారులను జిల్లా అధనపు కలెక్టర్(రెవెన్యూ) రోహిత్ సింగ్ ఆదేశించారు.గురువారం అదనపు కలెక్టర్ రఘునాథపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు.ఈసందర్భంగా భూభారతిలో దరఖాస్తుల వివరాలుఅడిగితెలుసుకున్నారు.భూభారతిలో నమోదైన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించా లన్నారు.దరఖాస్తుల పరిష్కారం జాప్యంతగదని వేగంగా పరిష్కరిం చాలని సిబ్బందిని ఆదేశించారు.అదనపు కలెక్టర్ వెంట తహశీల్దార్ ఫణి కిషోర్, గిర్దావర్ శరత్ చంద్ర, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ◆ విలాసాగర్,వీరాపూర్,పోతులవాయి గ్రామాల్లో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాలు
- ◆ కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్. మౌనిక






**కాటారం,ఆగస్టు 21 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల విలాసాగర్, వీరాపూర్, పోతులవాయి గ్రామాల్లో గురువారం రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్.మౌనిక ఆదేశాల మేరకు ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాలు ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా డాక్టర్.మౌనిక మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా బరీ వర్షాలు కురుస్తుండడంతో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని గ్రామాల్లో పర్యటించి సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేస్తూ, ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు తెలియజేసారు.సీజనల్ వ్యాధులు అయినటువంటి టైఫాయిడ్,మలేరియా,చికెన్ గున్యా,డెంగ్యూ,రక్త హీనత లాంటి వ్యాధులు ప్రబలకుండా ఉండడానికి గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించారు.ప్రతి శుక్రవారం,మంగళ వారం డ్రై డే నిర్వహించాలని సూచించారు. దోమలు వ్యాప్తి చెందకుండా,కుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని,జ్వరం వచ్చిన వెంటనే ఆశా కార్యకర్తను గాని,మహిళా ఆరోగ్య కార్యకర్త ను గాని,ప్రభుత్వ ఆసుపత్రిని గాని సంప్రదించి,రక్త పరీక్షలు చేయించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు.ప్రభుత్వ ఆసుపత్రిలో జ్వరానికి సంబంధించిన అన్ని రకాల రక్త పరీక్షలు ఉచితంగానే చేయబడుతాయని,కావున జ్వరం అని తెలియగానే రక్త పరీక్షలు చేయించు కోవాలని తెలియజేసారు.గ్రామాల్లో ప్రజలకు అవసరం ఉన్న వారికి రక్త పరీక్షలు నిర్వహించి,ఉచిత మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఓడిపిలవంచ సబ్ సెంటర్ ఏంఎల్ఎచ్పి డాక్టర్.తిరుపతి రెడ్డి, చింతకాని సబ్ సెంటర్ ఏంఎల్ఎచ్పి డాక్టర్.గీత, గంగారం ఎంఎల్ఎచ్పి డాక్టర్ సుమన్,ఏఎన్ఎం లు సిఎచ్.సరోజన,పద్మావతి,రజిని,ఆశా కార్యకర్తలు, గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### వర్షాకాలంలో విద్యుత్ పట్ల

# తగు జాగ్రత్తలు తీసుకోవాలి

- ◆ పలు పాఠశాలల విద్యార్థులకు అవగాహన కల్పించిన విద్యుత్ శాఖ అధికారులు





**కాటారం,ఆగస్టు 21 నవభూమి ప్రతినిధి:** వర్షాకాలంలో విద్యుత్ పట్ల పాటించాల్సిన జాగ్రత్తల గురించి విద్యుత్ అధికారులు మంగళవారం రోజున దేవరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో,అలాగే కాటారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, జూనియర్ కళాశాలలో విద్యార్థులకు విద్యుత్ వాడకం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యుత్ సిబ్బంది మాట్లాడుతూ వ్యవసాయ బావుల వద్ద మోటార్లు, స్టార్టర్ లను తడి చేతులతో తాకద్ధని,మోటార్లలో ఏమైనా సమస్యలు వచ్చినప్పుడు సొంతంగా మరమ్మతులు చేయకుండా సంబంధిత మెకానిక్ ను సంప్రదించాలని,విద్యుత్ సరఫరాలో సమస్య లు ఎదురైనప్పుడు రైతులు, ప్రజలు విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వాలని,మోటార్ల వద్ద స్టార్టర్ లను చెక్క బాక్సులో ఎత్తుగా ఏర్పాటు చేసుకోవాలని,మోటార్లకు నేరుగా విద్యుత్ సరఫరా కాకుండా మధ్యలో ఫ్యూజ్ బాక్స్ ఏర్పాటు చేసుకోవాలని,వర్షాలకు తెగిపడిన విద్యుత్ తీగలు, కూలిన స్తంభాల వద్ద విద్యుత్ సరఫరా అయితే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని,ఇంటి ఆవరణలో ఏర్పాటు చేసుకున్న ఇనుప రేకు లకు విద్యుత్ సరఫరా అయ్యే అవకాశాలు ఉన్నాయని,ఇనుప తీగలను దండాలుగా కట్టు కోవద్ధని,పశువులు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ లు,తీగల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ప్రతి ఇంట్లో వైరింగ్ కోసం నాణ్యమైన ఉత్పత్తులను విని యోగించాలని,ముందస్తు జాగ్రత్తగా తప్పకుండా ఎర్తింగ్ చేసుకోవాలని,చేతులతో ప్లగులు,మోటార్ల ను ముట్టు కోవద్ధని,చార్జింగ్ పెట్టి సెల్ ఫోన్ లో మాట్లాడొద్దు అని,విద్యుత్ షాక్ కు గురైన వ్యక్తిని ముట్టుకోకుండా,అతడిని విద్యుత్ తీగల నుంచి వేరు చేసేందుకు కర్ర,ప్లాస్టిక్ వస్తువులతో ప్రయత్నించాలని తెలియజేసారు. వ్యవసాయ క్షేత్రాల వద్ద నాణ్యత గల పంపు సెట్లను వినియోగించాలని,ఇంట్లో,వ్యవసాయ పొలాల వద్ద విద్యుత్ వైర్లు ఫెయిల్ అయిన వాటిని గుర్తించి నాణ్యమైన కొత్తవి వినియోగించాలని,పంట పొలాల చుట్టూ విద్యుత్ తీగల కంచెను ఏర్పాటు చేయవద్దు అని,విద్యుత్ కంచెలు ఏర్పాటు చేయడం చట్టరీత్యా నేరం అని అవగాహన కల్పించారు.మోటారు రిపేర్లు అర్హత గల మెకానిక్ తో మాత్రమే చేయించాలని,తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ వైర్లను గుర్తించి అధికారులకు చెప్పాలని, ట్రాన్స్ ఫార్మర్ లకు కంచె ఏర్పాటు చేసుకోవాలని విద్యుత్ సిబ్బందితో కాకుండా సొంతంగా మరమ్మతులు చేయకూడదు అని సూచించారు. వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.కావున ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉంటూ ప్రమాదాల బారిన పడకుండా అవగాహనతో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. విద్యుత్ స్తంభాలు కూలడం, విద్యుత్ తీగలు తెగి పడడం వంటివి జరిగితే వెంటనే విద్యుత్ అధికారులకు సమాచారం అందించాలి.రైతులు వ్యవసాయ బావుల వద్ద ఏర్పాటు చేసిన మోటార్ల వద్ద తడి చేతులతో ముట్టుకోకుండా జాగ్రత్తలు పాటించాలి.అతుకులు గల పాత వైర్లకు బదులుగా కొత్త వైర్లను ఏర్పాటు చేసుకోవాలి అని పేర్కొన్నారు.


# పాలకుర్తిలోనే ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలి

**పాలకుర్తి నవభూమి ఆగస్టు 21:** జనగామ జిల్లా పాలకుర్తి మండలంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలని బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు మారం రవికుమార్ గురువారం డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మారం రవి కుమార్ మాట్లాడుతూ.. ఇప్పటివరకు పాలకుర్తికి విద్యా రంగంలో అన్యాయం జరిగిందని,గత ప్రభుత్వాలు ఈ ప్రాంతంలో విద్యాసంస్థలు ఏర్పాటు చేయకుండా పక్క మండలాలకు తరలించాయని విమర్శించారు.పాలకుర్తి విద్య పరంగా వెనుకబడిన ప్రాంతమని, ఇక్కడి విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఇంటిగ్రేటెడ్ స్కూల్ అత్యవసరమని స్పష్టం చేశారు.అలాగే కొడకండ్లలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నిర్ణయం సరైనది కాదని అన్నారు.ఎమ్మెల్యే అభిప్రాయంతో విభేదిస్తూ,పాలకుర్తిలోనే ఈ పాఠశాలను ఏర్పాటు చేయాలని, లేకుంటే బీజేపీ మండల పార్టీ తరుపున ఎలాంటి ఉద్యమానికైనా సిద్ధమని,కొడకండ్ల మండల కేంద్రానికి కేవలం మూడు కిలోమీటర్ల దూరంలోనే వెలిశాలలో తుంగతుర్తి నియోజకవర్గానికి చెందిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని,ఈ నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల జూలై 14న తుంగతుర్తి పర్యటనలో శంకుస్థాపన చేసినారని, అక్కడ పద్మశాలిలు ఎక్కువని, వారికి టెక్స్టైల్ పార్క్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఇక పాలకుర్తిలో స్థలం లేనట్టుగా చెప్పడం కూడా సరికాదన్నారు.ప్రభుత్వ స్థలాన్ని మేము చూపించడానికి సిద్ధంగా ఉన్నామని, అవసరమైతే రైతులు స్వచ్ఛందంగా స్థలాన్ని ఇవ్వడానికి కూడా సిద్ధంగా ఉన్నారని తెలిపారు.పాలకుర్తి అభివృద్ధి కోసం ప్రజలు, రైతులు, ప్రతి ఒక్కరు కూడా సన్నద్ధంగా ఉన్నారన్నారు.పాలకుర్తిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయకుంటే ఉద్యమానికి వెనుకాడబోమని తెలిపారు.అన్ని పార్టీలను కలుపుకుని పెద్ద ఎత్తున ప్రజా పోరాటం చేపడతామని హెచ్చరించారు. ఈ నిర్ణయం మారకపోతే వదిలే ప్రసక్తే లేదని, పాలకుర్తిలో అందరి భాగస్వామ్యంతో గట్టిపోరాటం చేస్తామని స్పష్టం చేశారు. పాలకుర్తి ప్రజలు విద్యా పరంగా ఎప్పటి నుంచో వెనుకబడ్డారని, ఇప్పుడు మరోసారి అన్యాయం జరుగుతున్నట్లు ఆరోపించారు.ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం ప్రజల న్యాయబద్ధమైన డిమాండ్ ను ప్రభుత్వం పట్టించుకోవాలని అన్నారు.



# మున్సిపాలిటీ వార్డులను శాస్త్రీయంగా విభజించాలి

**కల్వకుర్తి,ఆగస్టు21,నవభూమిన్యూస్:-**రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కల్వకుర్తి మున్సిపాలిటీలోని వార్డులను క్రమ పద్ధతిలో శాస్త్రీయంగా విభజన చేయాలని బిజెపి నాయకులు కోరారు ఆర్ డి ఓ ఆఫీస్ లో జరిగిన ఓటర్ లిస్ట్ అవగాహన సదస్సులో బిజెపి నాయకులు పాల్గొన్నారు.కల్వకుర్తి ఆర్డీవో గా నూతనంగా నియమింపబడిన ఎంపీ జనార్దన్ రెడ్డి గారిని శాలువాతో సత్కరించారు తదనంతరం కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఓటర్ లిస్టులో గల పలు సమస్యలను లిఖితపూర్వకంగా అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో వార్డులను విభజించేటప్పుడు అధికార పార్టీ నాయకులకు అనుకూలంగా విభజన చేయడం గతంలో జరిగింది, వార్డుల విభజన జరిగేటప్పుడు అన్ని పార్టీల సమ్మతి తీసుకోవాలి, బిఎల్వోలు ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని వారిపై తగు చర్యలు చేపట్టాలని, తిలక్ నగర్ కాలనీ ప్రజలకు స్థానికంగానే పోలింగ్ బూతు ఏర్పాటు చేయాలని,ఒక ఇంట్లోని ఓట్లు అన్నీ కూడా ఒకే వార్డులో ఉండేలా చూడాలని,18 ఏళ్ళు నిండిన ప్రతి యువతీ యువకులకు వెంటనే ఓటర్ నమోదు కార్యక్రమం చేపట్టాలని,ఇంటి నెంబర్ల ప్రకారం కాకుండా బౌండరీల ప్రకారం వార్డులు ఏర్పాటు చేయాలని,పలు సూచనలు చేశారు పై సూచనలు దృష్టిలో పెట్టుకొని ఓటర్ లిస్టులు తయారు చేయాలని ఏకపక్షంగా నిర్ణయం తీసుకుంటే భారతీయ జనతా పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తుందని తెలియజేశారు.ఇకార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్,జిల్లా ఉపాధ్యక్షులు బోడ నరసింహ,సీనియర్ నాయకులు,సూర్య కృష్ణ గౌడ్, నీరుకంటి రాఘవేందర్ గౌడ్,నరేడ్ల శేఖర్ రెడ్డి, సురేందర్ గౌడ్, పెద్దారి విజయ్,చందు ముదిరాజ్,పట్టణ ప్రధాన కార్యదర్శి నాప శివ,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## వరంగల్ గ్రామీణ ఎస్సీ యువతకు వ్యాపార అవకాశాలు కల్పించాలి

### వరంగల్ ఎంపి డా.కడియం.కావ్య



**జనగామ నవభూమి ప్రతినిధి ఆగస్టు(21)** వరంగల్ జిల్లాలోని గ్రామీణ ఎస్సి యువత కోసం వ్యాపార అవకాశాలు కేంద్రం కల్పించాలని పార్లమెంట్లో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య డిమాండ్ చేశారు.ప్రధాని ఉపాధి కల్పన పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో చిన్న చిన్న వ్యాపారాలు పెరుగుతున్నాయని, ఇందులో ఎస్సియువతకు ఎక్కువ సబ్సిడీలు కల్పించడం వల్ల వారికి వ్యాపారం చేయడం సులభమవు తుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు అన్నారు.ఎస్సి,ఎస్టి హబ్ ఉన్న వరంగల్లో ప్రధాని ఉపాధి కల్పన పథకం ద్వారా యువతకు శిక్షణ నైపుణ్యాలు మార్కెట్ అవకాశాలు, ప్రభుత్వ కొనుగోళ్లలో భాగస్వామ్యం కల్పిస్తే యువత ఆర్థికాభివృద్ధికి ఎంత గానో తోడ్పడుతుందని అన్నారు.వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు సూక్ష్మ,చిన్న మధ్యతరహా పరిశ్రమలశాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే ఈమేరకు లిఖిత పూర్వక సమాధానమిచ్చారు. ప్రధానిముద్రాయోజన పిఎంఎంవై పథకం ద్వారా వడ్డీ లేకుండా 20 లక్షల రూపాయల వరకు రుణాలు లభ్యమవుతున్నాయని తెలిపారు.వరంగల్‌లో ఇన్నోవేషన్ కోసం అవసరమైన ఇంక్యుబేషన్ సెంటర్ లేకపోవడంపై వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య నిరాశ వ్యక్తంచేశారు.వరంగల్లోఇంక్యు బేషన్ సెంటర్ ఏర్పాటుచేయాలని ఈసందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ఇంక్యుబేషన్ సెంటర్ ఏర్పాటు కోసం నిరంతరం కృషి చేస్తానని ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు.

## రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 282ను వెంటనే రద్దు చేయాలి

### తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబాసి పార్వతి



**భూపాలపల్లి,ఆగస్టు 21 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మలహర్ రావు మండలం కొయ్యూరులో గురువారం రోజున తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబాసి పార్వతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన పని గంటల పెంపు జీవో నెంబర్ 282 ను రద్దు చేయాలనీ తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఆద్వర్యంలో డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దుకాణాలు మరియు స్థాపనల చట్టం 1988 లోని సెక్షన్ 16, 17 కి సవరణ చేస్తూ 8 గంటల పని దినాన్ని 10 గంటలకు పెంచుతూ జులై ఐదున రాష్ట్ర ప్రభుత్వం జీవో 282 ను విడుదల చేసింది అని పేర్కొన్నారు. పని దినాన్ని చట్టబద్ధం చేసింది ఈ జీవో పెట్టుబడి దారులకు కార్పొరేట్ల సంస్థలకు ప్రయోజనాలు, లాభపేక్ష కోసమే ఉద్దేశించబడినదని,ఈ జీవో అమలయితే కార్మికులు తీవ్ర శ్రమ దోపిడీకి గురి అవుతారు అని,వ్యాపారం సవ్యంగా చేసుకునే పరిస్థితి ఉండదు కావున కార్మికులు ఐక్యంగా ఈ జీవో రద్దు కోసం కార్మికులు ప్రజలు ప్రజాస్వామ్య వాదులు పోరాడాలని పార్వతి పిలుపునిచ్చారు.

## కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జెపి నడ్డాను కలసిన వరంగల్ ఎంపీ

### వరంగల్‌లో వెల్నెస్ సెంటర్ ప్రారంభించాలి:డా. కావ్య



**జనగామ నవభూమి ప్రతినిధి ఆగస్టు(21)** కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి, జే.పి.నడ్డాను వరంగల్ ఎంపి, డా.కడియం.కావ్య మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా వరంగల్ ఎంపి మాట్లాడుతూ, వరంగల్లో సీజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్ను త్వరితగతిన ప్రారంభించాలని కోరుతూ కేంద్రమంత్రిని ఎంపీ డా. కడియం కావ్య కలసి విజ్ఞప్తి చేశారు.వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య విజ్ఞప్తి పట్ల సానుకూలంగా కేంద్ర మంత్రి స్పందించినారు.త్వరలోనే వరంగల్లో వెల్ నెస్ సెంటర్ ప్రారంభోత్సవానికి కృషి చేస్తానన్న కేంద్రమంత్రి హామీనిచ్చారు.ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, వరంగల్‌లో వేలాది మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులు ఉన్నారని,వరంగల్లో సీజీహెచ్ఎస్ సౌకర్యాలు లేకపోవడం వల్ల వారు హైదరాబాద్ లేదాఇతరనగరాలకు వెళ్లి చికిత్స పొందాల్సి వస్తోందని తెలిపారు.ఇదివృద్ధులు,దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారు తీవ్రఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతున్నదని వరంగల్ ఎంపీ కేంద్రమంత్రికి వివరించారు.కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే వరంగల్‌లో సీజిహెచ్ఎస్ సెంటర్కు ఆమోదం తెలిపిందని కానీ ఇంకా ప్రారంభం కానందువల్ల ఉద్యోగులు పెన్షనర్లు నష్టపోతున్నారని ఎంపీ తెలిపారు వెంటనే వరంగల్ సీజిహెచ్ఎస్ లో వైద్యసిబ్బంది నియామకం చేపట్టి, శాశ్వతభవనం కేటాయించి సెంటర్‌ను ప్రారంభించాలని ఎంపీ కేంద్రమంత్రి జె.పి.నడ్డాను కోరారు.వరంగల్ ఎంపీ విజ్ఞప్తి పట్ల సానుకూలంగా కేంద్ర మంత్రి జె.పి నడ్డా.స్పందించి వరంగల్లో సీజిహెచ్ఎస్ ఏర్పాటుకు కృషి చేస్తానని వెల్లడించారు.

## ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసా పత్రం అందుకున్న కార్యదర్శికి చిరు సన్మానం

**కాటారం,ఆగస్టు 21 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గంగారం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న బీరెల్లి కరుణాకర్‌కు ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం రోజున జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగిగా అవార్డ్,ప్రశంసా పత్రం తీసుకోవడం జరిగినది.ఈ సందర్భంగా తోటి ఉద్యోగులు గురువారం రోజున ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైన కరుణాకర్ ను గుర్తించి కాటారం ఎంపిడిఓ కార్యాలయంలో ఘనంగా సన్మానం చేసి,శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాటారం ఎంపిడిఓ అడ్డూరి బాబు, మండల పంచాయతీ అధికారి వీరస్వామి, కాటారం గ్రామ పంచాయతీ కార్యదర్శి షకీర్ ఖాన్‌తో పాటుగా పలు గ్రామ పంచాయతీల కార్యదర్శులు,మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నవభూమి
www.navabhoomi.in
8 | హైదరాబాద్
శుక్రవారం
22 । ఆగస్టు । 2025



# కార్మికులు నిద్ర సమస్యలను అధిగమించాలి: ప్రముఖ సైకాలజిస్టు పున్నంచంద్

**సిరిసిల్ల ఆగస్టు 21 నవభూమి బ్యూరో:** సైకాలజిస్ట్ కె. పున్నం చందర్ పిలుపు మైండ్ కేర్ అండ్ కౌన్సిలింగ్ సెంటర్, ప్రభుత్వ సాధారణ వైద్యశాల ఆధ్వర్యంలో సుందరయ్య నగర్‌లోని పవర్ లూమ్ కార్మికులకు మనోవికాస సదస్సును ప్రముఖ సైకాలజిస్ట్ కె.పున్నం చందర్ నిర్వహించారు. కార్మికులతో మానసిక ఆరోగ్యం, జీవనశైలి, నిద్ర ప్రాముఖ్యతపై చర్చించారు. ఈ సందర్భంగా పున్నం చందర్ మాట్లాడుతూ,"పవర్ లూమ్ కార్మికులు రోజువారీ కష్టమైన శారీరక శ్రమ, అనిశ్చితమైన జీవనశైలి కారణంగా నిద్రలేమితో బాధపడుతున్నారని అన్నారు. దీని వల్ల ఆందోళన, డిప్రెషన్, శారీరక అలసట, రక్తపోటు, మధుమేహం వంటి సమస్యలు వస్తాయని తెలిపారు. నిద్ర సమస్యలు నిర్లక్ష్యం చేస్తే దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు దారితీస్తాయి" అని కార్మికులకు వివరించారు. నిద్రలేమి వల్ల కలిగే ఇబ్బందులను గురించి తెలుపుతూ శారీరక అలసట, పనితీరు తగ్గిపోవడం, మానసిక ఆందోళన, చిరాకు పెరగుతుందని అన్నారు. దీర్ఘకాలంలో గుండె సంబంధిత వ్యాధులు, మధుమేహం వచ్చే ప్రమాదం ఉందన్నారు. కుటుంబ సంబంధాలు, సామాజిక జీవనశైలిపై ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు. నిద్ర సమస్యలను అధిగమించేందుకు పాటించవలసిన జాగ్రత్తలను గురించి వివరిస్తు ప్రతిరోజూ ఒకే సమయానికి నిద్రపోవడం, లేవడం చేయాలన్నారు. నిద్రకు ముందు మొబైల్, టీవీ వాడకాన్ని తగ్గించాలని కార్మికులకు సూచించారు. ఆధ్యాత్మిక అలవర్చుకోవడం, శ్వాస వ్యాయామాలు చేయాలని తెలిపారు. కాఫీ, టీ, మద్యం వంటి పదార్థాలను రాత్రి సమయాల్లో నివారించాలని కోరారు. "మంచి నిద్ర అనేది మంచి ఆరోగ్యానికి పునాది. క్రమబద్ధమైన జీవనశైలిని అలవాటు చేసుకుంటే కార్మికులు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటారు" అని కార్మికులను ప్రోత్సహించారు మైండ్ కేర్ అండ్ కౌన్సిలింగ్ సెంటర్ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలుపుతూ ఆందోళన, ఒత్తిడి తగ్గించేందుకు కౌన్సిలింగ్ సహాయం కోసం రావాలని కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో మైండ్ కేర్ అండ్ కౌన్సిలింగ్ సెంటర్ సిబ్బంది కొండ ఉమ, బూర శ్రీమతి, రాపెల్లి లత మరియు కార్మికులు పాల్గొన్నారు.

# బోధన - అభ్యాస సామాగ్రి మేళాకు విశేష స్పందన





**కాటారం,ఆగస్టు 21 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం రోజున బోధన – అభ్యాస సామాగ్రి మేళా ను నిర్వహించారు. ఈ టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ మేళా ఎంతో ఉత్సాహభరితంగా, విజయవంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య,ప్రత్యేక అతిథిగా మండల విద్యాధికారి శ్రీదేవి పాల్గొన్నారు. ఈ మేళాలో మండలంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొని తమ సృజనాత్మకతను, బోధన సామర్థ్యాలను వివిధ రకాలుగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పంతకాని తిరుమల మాట్లాడుతూ వనరుల యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ,విద్యా ప్రమాణాలను మెరుగు పరచడంలో ఇలాంటి మేళాల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. మండల విద్యాధికారి శ్రీదేవి మాట్లాడుతూ ఈ మేళ ద్వారా ఉపాధ్యాయులకు బోధన ప్రక్రియను మరింత ఆసక్తికరంగా,ఉపయోగకరంగా తీర్చిదిద్దే అవగాహన కలిగిందని అన్నారు. విద్యార్థులలో ఇటువంటి కార్యక్రమాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా మధు,శ్రీకాంత్,రఘునందన్ లు బాధ్యత వహించి,అనేక వినూత్న ప్రదర్శనలకు న్యాయమైన మూల్యాంకణాన్ని అందించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్,భగవాన్ రెడ్డిలు ముఖ్యపాత్ర పోషించారు. పాఠశాల ఉపాధ్యాయు లకు సాంకేతిక మార్గ దర్శకులుగా రిసోర్స్ పర్సన్స్ నరివెద్ది సత్యనారాయణ,సురేష్, మోహన్,పరమేశ్,వేణుగోపాల్ పాల్గొన్నారు.

# నేతకాని విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు బీరెల్లి రజని కుమార్‌కు చిరు సత్కారం


**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య**



**కాటారం,ఆగస్టు 21 నవభూమి ప్రతినిధి:** ఇటీవల కాలంలోనే నేతకాని విద్యార్థి విభాగం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులుగా నియమితులు అయినా బీరెల్లి రజని కుమార్ ను కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య గురువారం రోజున కాటారం మండల కేంద్రంలోని తన స్వగృహంలో శాలువాతో సన్మానం చేసి బొకే అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య మాట్లాడుతూ ముందుగా రజనీ కుమార్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ,నేతకాని విద్యార్థి విభాగం ఎదుగు దలకు కృషి చేయాలనీ అలాగే భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ పరంగా మరిన్ని పదవులు అధిరోహించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరి కుమార్ యాదవ్,బీరెల్లి మహేష్,కవిరే రాజశేఖర్,టిల్లు తదితరులు పాల్గొన్నారు

# బతుకమ్మ కుంట పనులను అందంగా తీర్చిదిద్దాలి

**జనగామ నవభూమి ప్రతినిధి ఆగస్టు(21)** బతుకమ్మ కుంట పనులను అందంగా తీర్చి దిద్దాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పింకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం పట్టణంలోని మునిసిపాలిటీ పరిధిలో చేపడుతున్న బతుకమ్మ కుంట అభివృద్ధిపనులను మున్సిపాలిటీ ఇంజనీరింగ్ ఉద్యానశాఖ అధికారులతో అధనపు కలెక్టర్ సందర్శించి పనులను పరిశీలించారు. వాకింగ్ ట్రాక్ పనులనుపరిశీలిస్తూ మొరంనింపి అందంగాతీర్చిదిద్దాలన్నారు. వంపు ప్రాంతాలను మరసతో సరి చేయించాలని విద్యుత్తు వైర్లు సరిచేసి లైట్సన్ని వెలిగేలాచర్యలు తీసుకోవాలన్నారు. చిల్డ్రన్పార్కో మట్టి అంటకుండా ఆటవస్తువులు చుట్టుఇసుకను నింపాలని సూచించారు. పార్క్ ఆవరణలో చెత్తచెదారం ఉండరాదని అవసరమైన చోట డస్ట్ బిన్స్ కూడా ఏర్పాటు చేయాలన్నారు. పార్కు నిర్వహణ ఎల్లవేళలా చేపడుతూ పరిశుభ్రంగా ఉంచా లన్నారు. అందమైనపూలమొక్కల కొరకు అడుగు లోతూ మట్టిని తీయించి ఎర్ర మట్టిని పోయాలని సూచించారు. నీటిలో పేర్కొన్న నాచును తొలగించేందుకుమత్స్య శాఖఅధికారి సహకారంతీసుకోవా లన్నారు. అదనపు కలెక్టర్ వెంట ఉద్యానశాఖఅధికారి శ్రీధర్ రావు మున్సిపల్ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# బాలబాలికల సంరక్షణసామాజిక బాధ్యత

- ◆ మానవ అక్రమ రవాణాపైన అవగాహన అవసరం
- ◆ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ నవభూమి ప్రతినిధిఆగస్టు(21)** బాలల రక్షణ అనేది ప్రతిఒక్కరి సామాజిక బాధ్యతని వారి భవిష్యత్తును సురక్షితంగా సంతోషంగామార్చడానికిఅందరూ కృషి చేయాలనీ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం బాల బాలికల రక్షణ మానవ అక్రమ రవాణా అనే అంశాలపైన ప్రజ్వల ఎన్జీవో. ఏకాశీల బిఆర్ కాలేజ్లో జిల్లా రిసోర్స్ పర్సన్కి అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొనిమాట్లాడారు. జిల్లాలో ఉన్న ప్రతి చిన్నారి రక్షణ ప్రథమ కర్తవ్యంగా అందరూ పరిగణి%శీ%చా లన్నారు. చిన్నారుల ప్రాథమిక అవసరాలు తీరుస్తూనే.. శారీరక, మానసిక లైంగికవేధింపులకు గురి కాకుండా చూసుకోవడం అత్యంత ప్రాధన్యమన్నారు. పిల్లలకు విద్య, వైద్యం, ఆహారం ఆశ్రయం పొందే హక్కుందని వారు హింసదోపిడీ అక్రమ రవాణాకు గురి కాకుండా చూసుకోవలిసిన బాధ్యత ఉంధని ఆన్నారు. బాలల రక్షణకు అధికారుల కృషితోపాటుసమాజం నుండి కూడా సహకారం తప్పని సరిగా ఉండాలన్నారు. వివిధ కార్యక్రమాల ద్వారా బాలబాలికల సంరక్షణకోసం ఉన్నచట్టాలు విధానాలను రక్షణ సేవలను హక్కుల గురించి అవగాహన కల్పించాలన్నారు. బాలల రక్షణ విద్యార్థి దశలో క్లిష్టమైనదని బాల బాలికలు 12 సంవత్సరాల పాటు పాఠశాలల్లో గడుపుతారన్నారు. అందుకనిపాఠశాలయాజమాన్యంపిల్లలతల్లిదండ్రులు వారి సంరక్షణ కోసం ప్రధాన భూమికను నిర్వహించాలన్నారు. బాలబాలికలు సామాజికభద్రతా ప్రయోజనాలను అనుభవించాలని ఆరోగ్యంగా పెరగడానికి అభివృద్ధి చెందడానికి మనవంతుగా బాధ్యత వహించా లన్నారు. అన్నిరకాల నిర్లక్ష్యం క్రూరత్వందోపిడీలనుంచిబాలలకు రక్షణ



కల్పించాలని ఏరకమైన అక్రమ రవాణాకు వారు గురికాకుండ చూసుకోవలిసినవసరం ఉందన్నారు. ఈఅవగాహన సదస్సులోఅభ్యసించిన అంశాలు కాంప్లెక్స్ సమావేశాలు, తల్లి దండ్రులతో జరిగే సమావేశాలలో చర్చించి వారికి కూడా అవగాహన కల్పించాలన్నారు. మానవ అక్రమ రవణ ఏవిధంగా జరుగుతుందని ఎటువంటిజాగ్రత్తలుతీసుకోవాలని అసాంఘిక కార్యకలాపాలను పాల్పడే వారి బారిన పడకుండా ఎలా జాగ్రత్తగా ఉండాలని అనుమానిత వ్యక్తులు కనిపిస్తే ఏంచేయాలో తదితర మానవ అక్రమరవాణా నిరోధఅంశాలపైన ప్రతీపాఠశాల కళాశాలలో అలాగే వివిధ సామజిక కార్యక్రమాలలో అవగాహన కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో కోర్స్ కోఆర్డి నేటర్ శ్రీనివాస్ జిసిడిఓ గౌసియా బేగంసెంటర్ఇంచార్జి మల్లిఖార్జున్ ,ప్రజ్వల ఎన్జీవో ప్రతినిదులు అంబర్ సింగ్, కృష్ణవేణి, రిసోర్స్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు

# పాలకుర్తి మండలంలో కలెక్టర్ విస్తృత పర్యటన

- ◆ మౌలిక వసతుల కల్పన కి వెంటనే చర్యలు!
- ◆ సజావుగా యూరియా అమ్మకాలు చేయా
- ◆ జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**పాలకుర్తి నవభూమి ఆగస్టు 21:** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ గురువారం విస్తృత స్థాయి పర్యటన చేశారు. పాల్కురికి సోమనాధుని స్మృతి వనంలో ఆహ్లాద కరమైన వాతావరణం ఉండేలా సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాలకుర్తి మండలంలో పర్యటించి పలు సందర్శనలు చేశారు. ముందుగా శ్రీ సోమేశ్వర ఆలయానికి సమీపంలో ఉన్న స్మృతి వనమును కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..స్మృతి వనం పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉండాలని,ఆలయంకి వచ్చే భక్తులు సందర్శించి కాసేపు గడిపే విధంగా తీర్చి దిద్దాలన్నారు. విద్యుత్, సీసీ కెమెరా లు,పిల్లల ఆట వస్తువులు, వనిత టీ స్టాల్ ఏర్పాటు,వాచ్ మెన్, తాగు నీటి వసతి తదితర మౌలిక వసతుల ఏర్పాటు కు సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే మండల సమాఖ్య సమావేశాల నిర్వహణ కోసం కేటాయించిన ఫంక్షన్ హాల్ ను సందర్శించి అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి ని కలెక్టర్ పరిశీలించి,మండలంలోని ప్రజల అవసరాల నిమిత్తం వారు ఏదైనా ఫంక్షన్ లను నిర్వహించు కునేలా ఎలాంటి ఇబ్బంది లేకుండా వసతులు ఉండాలన్నారు. అనంతరం మండలంలోని పలు ఫర్టిలైజర్ షాపులను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి,ఇప్పటివరకు యూరియా తీసుకున్న రైతుల వివరాలను రిజిస్టర్లో నమోదు చేశారా లేదా అని చూశారు. ఎన్ని ఎకరాలు ఉన్న రైతు.. ఎన్ని బస్తాల యూరియా తీసుకున్నారు, వారి వివరాలను నమోదు చేసారా లేదా అని రిజిస్టర్లను చెక్ చేసారు. అలాగే గోదాం లో ఉన్న స్టాక్ ని కూడా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ భాషా







మాట్లాడుతూ...సరిపడా యూరియా ఉన్నప్పటికీ కొరత సృష్టించాలని ప్రయత్నిస్తే చర్యలు తప్పవన్నారు. రైతులను ఎక్కువ సేపు వెయిటింగ్ చేపించకుండా యూరియా అమ్మకాలు త్వరగా కావాలన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి, ఇతర శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### భర్తను చంపిన కేసులో భార్యకు, భార్య ప్రియునికి

# యవజ్జీవ కారాగార శిక్ష

**మహాముత్తారం ఆగస్టు21 నవభూమి:** మహాముత్తారం మండలం రేగులగూడెం గ్రామానికి చెందిన మారుపాక నరసయ్య తండ్రి ఫకీర్ వయస్సు(56) ఎస్సీ మాదిగ అనే వ్యక్తి తన కొడుకు అయిన మారుపాక దేవేందర్ వయసు (32) అనే వ్యక్తి అనుమానాస్పదంగా అప్పుడు మృతి చెందటం జరిగింది. దానిపై విచారణ చేయవలసిందిగా ఆనాటి ఎస్సై సిహెచ్. శ్రీనివాస్‌కి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయగా అట్టి ఫిర్యాదు పై అనుమానాస్పద మృతిగా సీఆర్ నం. 126/2020 నందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఈ క్రమంలో ఇట్టి మృతుడి భార్య మారుపాక స్వప్న తండ్రి దేవేందర్(33) ఆమె మహాముత్తారం గ్రామానికి చెందిన లింగమల్ల కళ్యాణ్ (26) అనే వ్యక్తితో అక్రమ సంబంధం ఏర్పరచుకొన్నారని తెలిసింది. అట్టి అక్రమ సంబంధానికి భర్త అడ్డు వస్తున్నాడని అతన్ని అడ్డు తొలగిస్తే వారు సంతోషంగా ఉండొచ్చు అని ఆలోచనతో మారుపాక స్వప్న మరియు ఆమె ప్రియుడైన లింగమల్ల కళ్యాణ్ ఇద్దరు కలిసి తన భర్త అయిన మారుపాక దేవేందర్‌ని చంపాలని నిశ్చయించుకొని మద్యం అలవాటు ఉన్న మారుపాక దేవేందర్ ను మద్యంలో విషం కలిపి అతనితో తాగించి చంపాలనే ఉద్దేశంతో ముందస్తు పన్నాగం పన్ని లింగమల్ల కళ్యాణ్ ఒక మద్యం బాటిల్ విషాన్ని తీసుకొని వచ్చి స్వప్నకి ఇవ్వగా స్వప్న తన భర్త అయినా మారుపాక దేవేందర్‌కి మద్యం బాటిల్‌లో విషాన్ని కలిపి తాగించింది. అది తాగడం వలన దేవేందర్ చనిపోగా మద్యం ఎక్కువై చనిపోయినట్లుగా నాటకం ఆడటం జరిగినది కాగా పోలీసు విచారణలో పోస్టుమార్టం రిపోర్టులో విష ప్రయోగం వలన దేవేందర్ చనిపోయినట్లుగా నిర్ధారణ అయింది. కాగా అట్టి అనుమానాస్పద మృతి కేసును హత్య



కేసుగా మార్పు చేసి అప్పటి కాటారం సర్కిల్ ఇన్స్పెక్టర్ హాతి రామ్ నాయక్ పూర్తిస్థాయిలో కేసు దర్యాప్తు చేసి మారుపాక స్వప్న మరియు లింగమల్ల కళ్యాణి ముద్దాయిలుగా నిర్ధారించి వారి పైన కోర్ట్ నందు ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టు విచారణలో భాగంగా పోలీసువారి తరపున ఎ. శ్రీనివాస్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా తన వాదనలు వినిపించగా అట్టి వాదనలతో ఏకీభవించిన డిస్టిక్ సెషన్ జడ్జి సిహెచ్. రమేష్ బాబు అట్టి ఇరువురు ముద్దాయిలకు జీవిత కాల కారాగార శిక్ష విధిస్తూ గురువారం తీర్పు వెలువరించారు.

అనంతరం ఇట్టి ఇరువురు ముద్దాయిలను చర్లపల్లి సెంట్రల్ జైలుకి తరలించారు. ఈ సందర్భంగా కేసు విచారణలో ప్రతిభ కనబరిచిన అప్పటి ఎస్సై సిహెచ్. శ్రీనివాస్, సిఐ. హాతీ రామ్ మరియు సకాలంలో సాక్షులను ప్రవేశపెట్టి వారు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా జాగ్రత్తలు తీసుకున్న ప్రస్తుత కాటారం డిఎస్పి సూర్యనారాయణ, కాటారం సిఐ నాగార్జున రావు, అడవి ముత్తారం ఎస్ఐ మహేందర్ కుమార్ ని మరియు కోర్టులైజన్ ఆఫీసర్ గా ఉన్న జి వెంకన్నను, ఏఎస్ఐ ని, కోర్టు పిసి కె.రమేష్ లను జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖారే అభినందించారు.

# చిన్నారులకు ఎర్రబెల్లి ఆశీర్వాదం

**పాలకుర్తి నవభూమి ఆగస్టు 21:** జనగాం జిల్లా పాలకుర్తి మండలం బమ్మెర గ్రామానికి చెందిన,శివరాత్రి పరశరాములు రజిత దంపతుల కూతుర్లు శ్రీతిక, శ్రీవల్లి నూతన వస్త్రలంకరణ వేడుక పాలకుర్తి మండల కేంద్రంలోని మంగళ్య గార్డెన్ లో జరగగా, చిన్నారులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గురువారం ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ, గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు యువజన, సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డైరీల పంపిణీ

**అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్**



**పాలకుర్తి నవభూమి ఆగస్టు 21:** జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని దర్దేపల్లి గ్రామంలో జెడ్పిఎస్ఎచ్, ఎంపీపీఎస్ పాఠశాలల్లో 100 మంది విద్యార్థులకు డైరీలను అమ్మా చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో,, అజ్జూరి రజిత శ్రీరామ్ ఫైనాన్స్ జన్మదినం సందర్భంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధాన ఉపాధ్యాయులు సూర్యప్రకాశ్ ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్ మాట్లాడుతూ...పాఠశాల దశ నుండే విద్యార్థులు రోజువారీ పనులను నిర్దేశించుకోవాలని,డైరీ రాయడం అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి ఒర్రె కుమారస్వామి,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సబ్ జైలును సందర్శించిన జడ్జి



**జనగామ నవభూమి ప్రతినిధి:** జిల్లాన్యాయ సేవ అధికారిసంస్థ చైర్ పర్సన్ ప్రధాన న్యాయమూర్తి ప్రతిమ ఆదేశాను సారం మేరకు జిల్లా న్యాయ సేవ అధికారిసంస్థ కార్యదర్శి,సీనియర్ సివిల్ జడ్జ్ విక్రమ్ జనగాంలోని సబ్ జైలును సందర్శించారు. జైల్లో ఉన్న నేరం మోపబడిన ఖైదీలను పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. న్యాయ వాదులు లేని ఖైదీలు ఎవరన్నా ఉన్నారా? అలాంటి వాళ్ళు ఉంటే జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ దృష్టికి లిఖితపూర్వకంగా తెలియ జేయండన్నారు. ఉచిత న్యాయ వాదిని ఇస్తామని, ఒక్క రూపాయి కూడా ఫీజు రూపంలో న్యాయ వాదులకు ఇవ్వవలసిన అవసరం లేదన్నారు. ఖైదీల కోసం జైల్లో ఏర్పాటు చేసిన లీగల్ ఎయిడ్ క్లినిక్ను కూడా ఏర్పాటు చేశామని ఆన్నారు. అందుబాటులో ఉన్న చీఫ్లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం రవీంద్ర అడ్వకేట్ దరఖాస్తులు రాసుకోవటానికి సహాయకారికా పారా లీగల్ వాలంటరీ బి శేఖర్ ఉన్నారన్నారు. అలాగే భోజన వసతులు ఎలా ఉన్నాయని? విచారణలో ఉన్న ఖైదీలతో జైల్ సిబ్బంది ప్రవర్తన గురించి అడిగి తెలుసుకున్నారు. ఖైదీల కోసం ఏర్పాటుచేసిన కంప్లైంట్ బాక్సో సమస్యలను రాసి అందులో వెయ్యండని,ఆబాక్స్‌ను జిల్లా న్యాయసేవఅధికారిసంస్థమాత్రమే తెరుస్తారని అన్నారు.

# బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా దుంపల సంపత్ నియామకం



**పాలకుర్తి నవభూమి ఆగస్టు 21:** జనగామ జిల్లా బీజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా,పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన దుంపల సంపత్ నియామకం అయ్యారని బీజేపీ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా దుంపల సంపత్ మాట్లాడుతూ..తనను బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ కి,నా నియామకానికి సహకరించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డికి,మాజి అధ్యక్షులు దశమంత రెడ్డికి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేవిఎల్ఎన్ రెడ్డి,రాష్ట్ర నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ శ్రేయోభిలాషులకు, మిత్రులకు, పేరుపేరునా ధన్యవాదాలు తెలియ జేస్తూ నాపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, జిల్లా పార్టీ కి కృతజ్ఞతలు తెలుపుతూ జిల్లా అధ్యక్షులు సహకారంతో జిల్లాలో పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని తెలియజేస్తున్నానని తెలిపారు.

# తురకలపల్లి గ్రామంలో కరెంటు సమస్య తీర్చిన మేరెడ్డి విజయేందర్ రెడ్డి

**కల్వకుర్తి,ఆగస్టు 21,నవభూమి న్యూస్:-** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం తురకలపల్లి గ్రామంలో కరెంటు సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని గ్రహించిన తురకలపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజేందర్రెడ్డి అధికారులతో మాట్లాడి సమస్యని పరిష్కరించారు. వివరాల్లోకి వెళితే తురకలపల్లి గ్రామంలో పోచమ్మ టెంపుల్ బోనాలకు రాత్రి సమయంలో మహిళలు,భక్తులు వెలుతురు లేక ఇబ్బంది పడుతున్నారు. ఆ విషయము తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేరెడ్డి విజేందర్ రెడ్డి వెంబడే ఎలక్ట్రిసిటీ అధికారులతో మాట్లాడి కల్వకుర్తి ఏ ఈ శ్రీనివాస్,లైన్మెన్ ప్రవీణ్ కుమార్ రెడ్డి వెంబడి స్పందించి పోల్స్ మరియు కేబులు ఫిట్ చేయడం జరిగింది. ఫిట్ చేసిన తర్వాత స్తంభాలకు వీధిలైటు అమర్చడంజరిగింది. గ్రామంలో ఎస్సీ కాలనీలో బీసీ కాలనీలో కేబుల్ ఫిట్టింగ్ చేయడం జరిగింది. విద్యుత్ సమస్య తీర్చడానికి సహకరించిన ఎలక్ట్రిసిటీ ఏఈ శ్రీనివాసులు,లైన్మెన్ లకు తురకలపల్లి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. కరెంట్ సమస్య తీవ్రతరం కాకుండా సహకరించిన విద్యుత్ అధికారులకు తుర్కలపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మరియు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

